పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 171 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 22-9-2026 పేజీలు 12 వెల 5/-

# దానం అనర్హతపై సుప్రీం విచారణ

- హైకోర్టు తీర్పుకు సవాల్ - బుధవారం పిటిషన్‌పై విచారణ
- స్టే కోరనున్న దానం నాగేందర్ - ఖైరతాబాద్ రాజకీయాల్లో ఉత్కంఠ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 మీడియా టుడే**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం ముందుకు చేరింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టులో ప్రత్యేక పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఆయన తరఫు న్యాయవాదులు కోరగా, సుప్రీంకోర్టు అందుకు అంగీకారం తెలిపింది. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా చర్చనీయాంశంగా మారింది. హైకోర్టు తీర్పు అనంతరం ఏర్పడిన రాజకీయ, న్యాయ పరిణామాలపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట దానం నాగేందర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైకోర్టు తీర్పు వల్ల తక్షణ ప్రభావాలు ఏర్పడే అవకాశం ఉందని, అందువల్ల అత్యవసర విచారణ అవసరమని ఆయన ధర్మాసనానికి వివరించారు. వాదనలు పరిశీలించిన ధర్మాసనం పిటిషన్‌ను బుధవారం, సెప్టెంబర్ 23న విచారణకు తీసుకుంటామని ప్రకటించింది. దీంతో దానం నాగేందర్‌కు తాత్కాలిక ఉపశమనం లభించే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ విచారణ ఫలితం భవిష్యత్తు పరిణామాలను ప్రభావితం చేసే అవకాశముంది. హైకోర్టు తీర్పు అమల్లో కొనసాగితే ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా పరిగణించే పరిస్థితి ఏర్పడవచ్చని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు భావిస్తున్నారు. ఆ పరిస్థితిలో ఎన్నికల సంఘం ఉపఎన్నికల ప్రక్రియను ప్రారంభించే అవకాశం ఉందని వారు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లనున్నారు. అందువల్ల హైకోర్టు ఉత్తర్వులపై తక్షణమే స్టే విధించాలని వారు కోరనున్నారు. ఒకవేళ సుప్రీంకోర్టు స్టే మంజూరు చేస్తే ప్రస్తుత పరిస్థితి యథాతథంగా కొనసాగవచ్చు. లేదంటే ఖైరతాబాద్ నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు మరింత వేగంగా మారే అవకాశముంది. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ఒక పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికై మరో పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేయడం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని ప్రత్యర్థి పార్టీలు ఆరోపించాయి. ఇదే వివాదం చివరకు న్యాయస్థానాల దాకా వెళ్లింది. దానం నాగేందర్ వ్యవహారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి న్యాయపోరాటం ప్రారంభించారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం పార్టీ ఫిరాయింపుల నిరోధక నిబంధనలు వర్తిస్తాయని వారు వాదించారు. ఎమ్మెల్యేగా కొనసాగుతూ మరో పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేయడం అనర్హతకు కారణమవుతుందని తమ పిటిషన్లలో పేర్కొన్నారు. ఈ అంశంపై విస్తృతంగా వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు వారి వాదనలను సమర్థిస్తూ తీర్పు వెలువరించింది. ఆ తీర్పు రాజకీయంగా, న్యాయపరంగా పెద్ద చర్చకు దారితీసింది. రాష్ట్ర రాజకీయాల్లో ఇది కీలక పరిణామంగా మారింది. అసెంబ్లీ స్పీకర్ గతంలో తీసుకున్న



నిర్ణయాలను పక్కనపెట్టి హైకోర్టు దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించడం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ తీర్పు వెలువడిన వెంటనే దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించడం ద్వారా వివాదం కొత్త మలుపు తిరిగింది. ఇప్పుడు అత్యున్నత న్యాయస్థానం ఈ అంశాన్ని ఎలా పరిశీలిస్తుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. హైకోర్టు తీర్పును నిలబెడుతుందా, లేక స్టే మంజూరు చేసి తదుపరి విచారణ కొనసాగిస్తుందా అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. ఖైరతాబాద్ నియోజకవర్గ భవిష్యత్తుతో పాటు పార్టీ ఫిరాయింపుల చట్టానికి సంబంధించిన కీలక అంశాలపై కూడా ఈ కేసు ప్రభావం చూపే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కేదారి దంపతుల కుటుంబానికి సాయం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.10 లక్షలు
- లింగాల కేదారి సేవల స్మరణ
- కుటుంబ సభ్యులకు ఆర్థిక అండ

**హనుమకొండ, సెప్టెంబర్ 21 మీడియా టుడే**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకితభావంతో సేవలందించిన దివంగత లింగాల కేదారి, ఆయన భార్య దివంగత పుష్పలత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉద్యమ కాలంలో కేదారి దంపతులు చేసిన సేవలను గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులను కొంతవరకు తగ్గించేందుకు ఈ సాయం ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన కుటుంబ సభ్యులకు సహాయం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో లింగాల కేదారి, పుష్పలత చేసిన సేవలను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. సాధారణ హోటల్ నిర్వహిస్తూ ఉద్యమకారులకు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారని పేర్కొన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని భావించి ఆహారాన్ని వృథా చేయకూడదనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశారని గుర్తుచేశారు. ఉద్యమానికి వచ్చిన వారికి ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా సేవలు అందించారని తెలిపారు. వారి సేవాభావం తెలంగాణ సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఉద్యమ చరిత్రలో వారి కృషి ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. హనుమకొండలోని శాంతినగర్ పోస్టల్



కాలనీకి చెందిన లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న, ఆయన భార్య పుష్పలత 2026 సెప్టెంబర్ 10న జరిగిన విషాదకర ఘటనలో మరణించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వారి మరణ వార్త తెలిసిన వెంటనే పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో సేవలందించిన కుటుంబం ఇలా విషాదానికి గురికావడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం కూడా ఈ ఘటనపై స్పందించి సహాయ చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక విధుల అధికారి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.10 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేశారు. ఈ నిధులను కుటుంబ సభ్యులకు అందించేందుకు అవసరమైన పరిపాలనా ప్రక్రియలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

# యూనైటెడ్ రష్యా పార్టీ ఘన విజయం

**రష్యా, సెప్టెంబర్ 21 మీడియా టుడే**

దిగువ సభకు (స్టేట్ డుమా) జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు పుతిన్ అనుకూల యునైటెడ్ రష్యా పార్టీ ఘన విజయం సాధించింది. చెప్పుకోదగిన ప్రతిపక్ష పార్టీలు లేకపోవడంతో పుతిన్ పార్టీ విజయం నల్లేరుమీద నడకలా మారింది. ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక రష్యాలో ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. రష్యా దిగువ సభలో మొత్తం 450 సీట్లు ఉంటాయి. వీటిలోని సగం సీట్లల్లో పార్టీలు అభ్యర్థులను పోటీలోకి దింపుతాయి. మిగిలిన సగం సీట్లలో (పార్టీ లిస్టు) ప్రజలు నేరుగా పార్టీలనే ఎంచుకుంటారు. పార్టీలకు వచ్చిన ఓట్ల ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుంది. 5 శాతానికి దిగువ ఓట్లు సాధించిన పార్టీలకు ఎలాంటి సీట్ల కేటాయింపు ఉండదు. రష్యా మీడియా కథనాల ప్రకారం, ఇప్పటివరకూ 90 శాతం ఓట్ల కౌంటింగ్ పూర్తైంది. డుమాలోని మొత్తం సీట్లలో యునైటెడ్ రష్యా పార్టీకి 355 సీట్లు లభించగా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ రష్యాకు 40 సీట్లు లభించాయి. లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి 25 సీట్లు, న్యూపీపుల్ పార్టీకి 20 సీట్లు దక్కాయి. ఈ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రజల మద్దతు పుతిన్‌కు దక్కిందని అధికార పార్టీ ఘనంగా ప్రకటించింది. ఇదిలా ఉంటే, తాజా



విజయంతో పుతిన్ మరింత మంది రష్యన్లను సైన్యంలోకి చేర్చుకునే అవకాశం ఉందన్న భయాలు కూడా ఉన్నాయి. పుతిన్ మాత్రం అలాంటి ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. పార్లమెంటు దిగువ సభతో పాటు రష్యాలోని వివిధ ప్రాంతాలు, పుర పాలక సంస్థలు, గవర్నర్‌ల పరిధిలోని ప్రాంతాలకు ఎన్నికలు జరిగాయి. ముఖ్యంగా పోలింగ్ చివరి రోజున డ్రోన్ దాడులతో ఉక్రెయిన్ విరుచుకుపడింది. అయితే, ఉక్రెయిన్ దాడులను తాము సమర్థవంతంగా తిప్పి కొట్టామని రష్యా రక్షణ శాఖ తెలిపింది.

# కేసీఆర్ ఫామ్‌హౌస్ భూముల సర్వే

- ఎర్రవల్లిలో కొనసాగుతున్న పరిశీలన
- ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి
- రైతులకు నోటీసులు జారీ
- సమగ్ర నివేదికకు అధికారులు సిద్ధం

**సిద్దిపేట, సెప్టెంబర్ 21 మీడియా టుడే**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై రెవెన్యూ శాఖ అధికారులు చేపట్టిన సర్వే కొనసాగుతోంది. ఎర్రవల్లితో పాటు వెంకటాపూర్, వరదరాజుపూర్ గ్రామాల సరిహద్దుల్లో ఉన్న భూములను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆదివారం సెలవు కారణంగా తాత్కాలికంగా నిలిచిన సర్వే కార్యక్రమం సోమవారం ఉదయం నుంచి మళ్లీ ప్రారంభమైంది. భూముల యాజమాన్యం, హద్దులు, రికార్డులపై సమగ్ర సమాచారం సేకరించే లక్ష్యంతో అధికారులు క్షేత్రసాయిలో పరిశీలనలు చేపడుతున్నారు. ఈ సర్వే రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. భూముల స్థితిగతులపై స్పష్టత తీసుకురావడమే ప్రధాన ఉద్దేశంగా అధికారులు చెబుతున్నారు. సర్వే నంబర్ 325 పరిధిలో ఉన్న భూములపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు మొత్తం 388 ఎకరాల విస్తీర్ణాన్ని పరిశీలిస్తున్నారు. ఇందులో ప్రభుత్వ భూములు ఎంత ఉన్నాయి, అసైన్డ్ భూముల పరిమాణం ఎంత, ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి, ప్రైవేటు పట్టా భూముల విస్తీర్ణం ఎంత అనే అంశాలను నమోదు చేస్తున్నారు. భూముల యాజమాన్య చరిత్రతో పాటు గతంలో జరిగిన మార్పులు, బదిలీలను కూడా పరిశీలిస్తున్నారు. ప్రతి ఎకరా భూమికి



సంబంధించిన వివరాలను రికార్డులతో సరిపోల్చి ధృవీకరించే ప్రక్రియ కొనసాగుతోంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు రికార్డుల ఖచ్చితత్వాన్ని నిర్ధారించడమే ఈ సర్వే లక్ష్యమని అధికారులు పేర్కొంటున్నారు. భూములపై ఉన్న అన్ని హక్కుల అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నారు. ఈ సర్వే కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సేవ్యానాయక్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళతో పాటు స్థానిక తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొంటున్నారు. ప్రత్యేక బృందాలుగా విభజించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహిస్తున్నారు. భూముల హద్దులను ఖచ్చితంగా గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. శాటిలైట్ మ్యాపింగ్‌తో పాటు భౌగోళిక సమాచార వ్యవస్థల సహాయంతో సరిహద్దులను నిర్ధారిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పాత రికార్డులతో పోల్చి భూముల అసలు స్థితిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో సర్వే మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా జరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. సర్వే నంబర్ 325 పరిధిలో భూములు కలిగి ఉన్న రైతులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. వంద మందికి పైగా రైతులు ఈ నోటీసులు అందుకున్నట్లు సమాచారం.

# తక్షణం జూరాల నుంచి నీరు విడుదల చేయాలి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**హైదరాబాద్, సెప్టెంబరు 21 మీడియా టుడే**

కృష్ణా ఆయకట్టు రైతులకు సాగునీరందించేందుకు తక్షణం జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. అవసరమైతే, ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంల నుంచి నీటి విడుదల కోసం కర్ణాటక సీఎంతో చర్చించాలని సూచించారు. బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నీటిపారుదల శాఖ ఇంజినీర్‌లతో కలిసి తమ పార్టీ ప్రతినిధి బృందం మంగళవారం జూరాల ప్రాజెక్టును సందర్శిస్తుందని తెలిపారు. ఆయకట్టు రైతులను కూడా కలుసుకుని, వారి ఇబ్బందులను తెలుసుకుంటామన్నారు. 'ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం ఉంటుందని వాతావరణ నిపుణులు ముందే హెచ్చరించినా ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోలేదు?



ప్రత్యామ్నాయ ప్రణాళికపై ఎందుకు సమీక్షించలేదు?' అని ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు రాష్ట్రంలో ఫసల్ బీమా యోజనను ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. కీలక సమస్యలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు.

# రూ.2వేలకు పైబడిన యూపీఐ చెల్లింపులను అనుమతించబోం

**భోపాల్, సెప్టెంబరు 21: మీడియా టుడే**

అక్టోబరు 16 నుంచి రూ.2వేలకు పైబడిన యూపీఐ చెల్లింపులను అనుమతించబోమని పంజాబ్, మధ్యప్రదేశ్ పెట్రోల్ పంప్ డీలర్లు స్పష్టం చేశారు. నగదు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపులకు అనుమతిస్తామని వెల్లడించారు. పెట్రోల్ విక్రయాల్లో తమ మార్జిన్ తక్కువగా ఉంటోందని, 0.4శాతం ఎండీఆర్ భరించలేమని వివరించారు.

# పేదలకు నగరంలోనే సొంత నివాసం

- పట్టణ పేదల సొంతింటి కల సాకారం - ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శ్రీకారం - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన - పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక




**హైదరాబాద్, సెప్టెంబర్ 21మీడియా టుడే**

హైదరాబాద్ మహానగర పరిధిలోని పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గం మల్కం చెరువు సమీపంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. పట్టణ పేదలకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే గౌరవప్రదమైన నివాసాలను కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పేదలను నగరానికి దూరంగా తరలించే విధానానికి భిన్నంగా నగరంలోని కీలక ప్రాంతాల్లోనే ఇళ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. పేదలకు ఆత్మగౌరవంతో జీవించే చిరునామా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఈ కార్యక్రమం అమలవుతోందని తెలిపారు. ఇందిరమ్మ టవర్స్ ద్వారా పేద కుటుంబాలకు కేవలం ఇల్లు మాత్రమే కాకుండా భవిష్యత్తుకు భరోసా కల్పించే ఆస్తిని అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన ప్రాంతాల్లోనే పేదలకు ఇళ్లు నిర్మించడం ద్వారా వారికి భద్రత, స్థిరత్వం కల్పిస్తున్నామని తెలిపారు. ఎకరం విలువ వందల కోట్ల రూపాయలు ఉండే ప్రాంతాల్లో పేదలకు సొంత నివాసం కల్పించడం ప్రభుత్వ సామాజిక నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇళ్లతో పాటు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లబ్ధిదారులకు అన్‌డివైడెడ్ వాటా కూడా కల్పించనున్నట్లు వెల్లడించారు. నమోదు రుసుములు లేకుండా యాజమాన్య పత్రాలు అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. సిఫార్సులు, ఒత్తిళ్లు, పైరవీలకు తావులేకుండా పూర్తిగా అర్హత ఆధారంగా ఎంపిక జరుగుతోందన్నారు. లాటరీ విధానం ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఎంపిక ప్రక్రియపై అభ్యంతరాలు స్వీకరించే విధానాన్ని కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పారదర్శకతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతి నియోజకవర్గంలో తొలి విడతగా 480 ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో టెండర్లు, ఒప్పందాల ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. నిర్మాణ పనులు త్వరలోనే మరింత వేగం పుంజుకుంటాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లకు ఆమోదం తెలిపినట్లు తెలిపారు.

# శాలిగౌరారం మండలంలో ప్రజా సమస్యలపై అధికారులకు వినతి

### ప్రభుత్వ స్థలాల పరిరక్షణతో పాటు బస్టాండ్, బోరు ప్రజలకు అందుబాటులోకి తేవాలి - వేముల శ్రీను, రిపోర్టర్

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,సెప్టెంబర్ 21:**
నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం ఊటుకూరు గ్రామంలో ప్రజా అవసరాల కోసం ఉన్న ప్రభుత్వ భూములు, బస్టాండ్, తాగునీటి సౌకర్యాలకు సంబంధించిన సమస్యలపై గ్రామ ప్రజల తరఫున వేముల శ్రీను మరియు మిత్రులు అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.ఊటుకూరు గ్రామ కంఠం పరిధిలోని సర్వే నంబర్లు 43, 44లో ఉన్న ప్రభుత్వ భూమి, బస్టాండ్ మరియు గ్రామానికి చెందిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ మధ్య ఉన్న స్థలంపై ఆక్రమణల ఆరోపణలు ఉన్న నేపథ్యంలో అధికారులు స్థల పరిశీలన నిర్వహించి, ప్రభుత్వ భూమి హద్దులను నిర్ధారించి, ఆక్రమణలు ఉన్నట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు అని వేముల శ్రీను అన్నారు. అదేవిధంగా బస్టాండ్ ఆవరణలో కిరాణా షాప్ పేరుతో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు విచారణ జరిపించాలని, ప్రజల సమక్షంలో బహిరంగంగా మద్యం సేవించడం వల్ల మహిళలు, చిన్నా రులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని నివారించాలని కోరారు.బస్టాండ్ సమీపంలోని ప్రజా బోరు మోటార్, స్టార్టర్ తదితర పరికరాలు నిరుపయోగంగా ఉండటంతో పాటు బోరు వద్దకు వెళ్లే మార్గం కూడా అడ్డంకులకు గురైనట్లు గ్రామ ప్రజలు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. బోరును మరమ్మతు చేసి, దారిని తెరిపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయాలపై నల్లగొండ జిల్లా కలెక్టర్, శాలిగౌరారం ఎంపీడీఓ, తహసీల్దార్, ఊటుకూరు విలేజ్ సెక్రటరీ తదితర అధికా రులకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.అలాగే 21-09-2026న మండల స్థాయి ప్రజావాణిలో ఫిర్యాదు నమోదు చేయగా Ref.No. DNAL+21092600034 కేటాయించబడిందని, ఫిర్యాదు శాలిగౌరారం మండల పంచాయతీ అధికారికి తదుపరి చర్యల కోసం పంపబడినట్లు వచ్చిన అధికారిక సందేశంలో పేర్కొనబడిందని తెలిపారు .ప్రజా స్థలాలు ప్రజలకే చెందాలి బస్టాండ్, తాగునీటి వనరులు ప్రజలకు అందుబాటులో ఉండాలి -- ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలి అని గ్రామ ప్రజలు కోరారు అని శ్రీను తెలిపారు.


బస్టాండ్‌లో అక్రమ షాప్.. బెల్ట్ షాప్.. ప్రజల ఆరోగ్యానికి ముప్పు
ప్రభుత్వ భూములు (సర్వే నం. 43, 44) ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోండి

# మోదీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరంలో
# పాల్గొన్న గణపురం మండల బిజెపి నాయకులు

**భూపాలపల్లి / మీడియా టుడే సెప్టెంబర్ 21**
ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు జరిగే సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా భూపాలపల్లి ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతు ల నిశిదర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి లింగంపల్లి ప్రసాద్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సేవే పరమావధిగా భావించి ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. రక్తదానం మహాదానం అని, ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడగలదని అన్నారు ఈ రక్తదాన శిబిరంలో యువమోర్చా నాయకులు, బీజేపీ కార్యకర్తలు, యువత ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.కార్యక్రమంలో గణపురం మండల ఇన్చార్జి జిల్లా కార్యదర్శి శివనాత్రి వేణు బిజెపి గణపురం మండల కన్వీనర్ మంద మహేష్ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు ఉడుత నాగరాజు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య మండల నాయకులు ఊర నవీన్ కుమార్ వడ్డేం రాజ శేఖర్ గొర్రె రవి మొలుగురి సుజన్ గద్దెల హేమంత్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

## జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా సెప్టెంబర్21(మీడియా టుడే)**
ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వకుండా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్, ఎం. సంపత్‌రావు, జిల్లా రెవెన్యూ అధికారి రవి కుమార్ లతో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులను స్వీకరించారు.ప్రజావాణిలో మొత్తం 30 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 08, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించినవి 05, పింఛన్లకు సంబంధించినవి 04, ఉద్యోగాలకు సంబంధించి 06, ఇతర శాఖలకు సంబంధించినవి 07 ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా, ప్రజలకు జవాబుదారీ తనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ఖేడ్ సమస్యలపై ప్రస్తావించిన
# ఎమ్మెల్యేకి మాజీ ఉపసర్పంచ్ ఘన సన్మానం

నారాయణఖేడ్ నియోజకవర్గంలో లోని పలు సమస్యలపై మాట్లాడిన ఖేడ్ ఎమ్మెల్యే మాట్లాడి నందుకు .నమ్లిమేట్ మాజీ ఉప సర్పంచ్ పందరి తన అనుచరులతో ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి ఘనంగా సన్మానం చేశారు.ముందుగా విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన డిప్యూటీ సీఎం మరియు విద్యుత్ శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారికి ఎమ్మెల్యే గారు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో విద్యుత్ లైన్ల బైఫర్‌కేషన్‌తో పాటు ఇతర విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అవసరమైన కొన్ని సబ్‌స్టేషన్లకు కూడా మంజూరు లభించిందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు విద్యుత్‌ను సరైన సమయంలో, నిరంతరాయంగా అందిం చేందుకు కింది స్థాయి అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్యే గసూచించారు. ముఖ్యంగా పెద్ద శంకరంపేట్ మండలంలో విద్యుత్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.అలాగే నియోజకవర్గంలోని తాగునీటి సమస్యను కూడా అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు మరియు పాడి అభివృద్ధి కొరకు పోరాడిన ఘనత ఖేడ్ ఎమ్మెల్యే కి దక్కుతాయని నమ్లిమేట్ మాజీ ఉప సర్పంచ్ పందరి.సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో,మాజీ సర్పచ్ పందరి,జీవన్,గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో .నాగజీవన్, మంచంధర్ రెడ్డి,అశోక్,విజయ్ పాల్గొన్నారు.



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 19 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 21**
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి 19 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరి తగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# నర్సంపేటలో ఘనంగా గణపతి నవరాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు

### అయ్యప్ప వేషధారణలో ముస్లిం చిన్నారి అప్స అద్భుత ప్రదర్శన



**నర్సంపేట, సెప్టెంబర్ 21 మీడియాటుడే న్యూస్**
గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నర్సంపేట పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మదర్స్ ల్యాండ్ హై స్కూల్‌కు చెందిన యూకేజీ విద్యార్థిని షేక్ అప్స తవ్వకల్ అయ్యప్ప వేషధారణలో "అయ్యప్ప దేవాయ నమః" పాటకు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. చిన్నారి తన హావభావాలు, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుని మంత్రముగ్ధులను చేసింది. ఆమె ప్రదర్శనకు ప్రేక్షకులు, నిర్వాహకులు చప్పట్లతో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారిని తీర్చిదిద్దిన చిరు మాస్టర్, జానీ మాస్టర్లను, అలాగే చిన్నారిని ప్రోత్సహించిన మదర్స్ ల్యాండ్ హై స్కూల్ చైర్మన్ రమేష్ను పద్మశాలి సేవా సంఘం సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.వివిధ మతాలకు చెందిన వారు పరస్పర గౌరవంతో పండుగల్లో భాగస్వామ్యం కావడం మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. చిన్నారి అప్స ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## అక్కల్చెడలో ఘనంగా వినాయక చవితి పూజలు

### సంస్కృతిక సారథి పడిధం రాజేందర్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మీడియాటుడే న్యూస్ సెప్టెంబర్ 21**
అక్కల్చేడ గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సంస్కృతిక సారథి పడిధం రాజేందర్ దంపతులు ఘనంగా వినాయక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని రాజేందర్ దంపతులు ఆకాంక్షించారు.భక్తులంతా భక్తి శ్రద్ధలతో గణపయ్యను కొలుస్తూ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## చలో సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జన



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 21**
: సోమవారం రోజు ఇల్లంతకుంట మండల కేంద్రం లోని మండల ముదిరాజ్ సంఘం లో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సొసైటీ కమ్యూనిటీ సభ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఈ నెల 26వ తారీఖున హలో ముదిరాజ్- చలో సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది ఈ సభ ముఖ్య ఉద్దేశం ఆనాటి కాలం నుండి ముదిరాజులు వెనుకబాటు తనానికి మరియు హక్కుల సాధనకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్టు రాబోయే కాలాలలో ముదిరాజులను రాజకీయంగా ఉద్యోగపరంగా అవకాశాలను కల్పించడానికి రిజర్వేషన్లు (బీసీ - డి నుండి బీసీ - ఏ) లోకి మార్చాలని , ముదిరాజ్ మత్స్య కారులకు వయస్సు 50"స0!! నిండిన ప్రతి ముదిరాజ్ సభ్యునికి పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని ముదిరాజుల బాణీని వినిపించడానికి ఈనెల ళి 26న సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జనరి సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు ఈసమావేశంలో ముదిరాజ్ ఇల్లంతకుంట ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు కూనబోయిన బాలరాజు ముదిరాజ్, ఉపాధ్యక్షులు రఘు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం -1 అధ్యక్షులు కూనబోయిన దేవయ్య ముదిరాజ్, సొసైటీ ట్రెజరర్ రెగుల కార్తీక్ ముదిరాజ్, ఎంద్ర భుచ్చయ్య, ముదిరాజ్ సభ్యులు కూనబోయిన కనుకయ్య ముదిరాజ్, కునబోయిన రాజు, కూనబోయిన సుధాకర్, కునబోయిన కనుకయ్య, కూనబోయిన బాలరాజు, రేగుల అనీల్, కునబోయిన బాలరాజు, కునబోయిన కార్తీక్, కునబోయిన పరశు రాం, కునబోయిన రాజు, ఎంద్ర రవి, ఎంద్ర నరేష్, కునబోయిన రాజు, కూనబోయిన శేఖర్, కునబోయిన కనుకరాజు , గంగు రాజు ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు

## బైక్--కారు ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

### క్రష్ ఇంజురీకి గురైన యువకుడికి 108 అత్యవసర సేవలు



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 21 మీడియా టుడే న్యూస్**
బైక్, కారు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడగా, విగ్నేష్ (19) తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో విగ్నేష్ కాలికి తీవ్ర క్రష్ ఇంజురీ కావడంతో పరిస్థితిని గమనించిన 108 సిబ్బంది ఈఎంటీ కరుణాకర్ వెంటనే అత్యవసర వైద్యం అందించారు.అనంతరం పైలట్ సాంబయ్య సహకారంతో విగ్నేష్‌ను మెరుగైన వైద్యం కోసం నర్సంపేట నుంచి ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో దీలీప్ (20) కూడా గాయపడినట్లు సమాచారం. 108 సిబ్బంది కరుణాకర్, పైలట్ సాంబయ్య సకాలంలో స్పందించి క్షతగాత్రుడికి అత్యవసర వైద్యం అందించి ఆసుపత్రికి తరలించారు.

## స్పెషల్ బస్సులు నడపాలని విద్యార్థులు ధర్నా



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 21:** పాఠశాల, కళాశాల సమయానికి అనుగుణంగా స్పెషల్ బస్సులు నడపాలని విద్యార్థులు ఆందోళన చేపట్టి ధర్నా నిర్వహించారు. మండల పరిధిలోని బెల్లాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద రోడ్డుపై బైఠాయించి విద్యార్థులు ధర్నా నిర్వహించారు .బెల్లాపూర్, పులకుర్తి, దోసపల్లి గ్రామాల విద్యార్థుల కోసం ఉదయం వేళ నారాయణఖేడ్ నుంచి ఆర్టీసీ బస్సులు పుల్ కుర్తి వరకు స్పెషల్ ప్రత్యేక బస్సులు నడపాలని పాఠశాల, కళాశాల విద్యార్థులు ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీఎం డౌన్ డౌన్ అంటూ ఆందోళన చేసి ధర్నా నిర్వహించారు. ఎస్సై కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు వెళ్లి నచ్చజెప్పి ఆర్టీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి స్పెషల్ బస్సు నడిపిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా, ఆందోళన విరమించారు.

## యుక్తితో, నేర్పుగా వ్యవహరించాలి

**ఆతిథ్య ఉపన్యాసంలో భారత-పశ్చిమ ఆసియా విధానంపై కల్నల్ రాజీవ్ అగర్వాల్**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 21 :** పశ్చిమ ఆసియాతో భారతదేశానికి ఉన్న అనుబంధం ఈనాటిది కాదని, ఎన్నో అంశాలతో ముడిపడి ఉన్న ఈ బంధాన్ని యుక్తితో, నేర్పుగా వ్యవహరించాలని న్యూఢిల్లీకి చెందిన చింతన్ రీసెర్చ్ ఫౌండేషన్ సీనియర్ రీసెర్చ్ కన్సల్టెంట్, కల్నల్ రాజీవ్ అగర్వాల్ (రిటైర్డ్) అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కే.ఎస్.పీ.పీ)లో 'ప్రాంతీయ సంఘర్షణ, విచ్ఛిన్నత నేపథ్యంలో భారత పశ్చిమ ఆసియా విధానాన్ని పున:సమీక్షించడం' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. పశ్చిమ ఆసియాతో భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న సంబంధాలను కల్నల్ అగర్వాల్ వివరించారు. సాంప్రదాయ సంబంధాల నుంచి ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడి, రక్షణ, అనుసంధానం, భద్రత, ప్రజల మధ్య సంబంధాలను కలిగి ఉన్న బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యానికి జరిగిన మార్పును ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం, కీలక పశ్చిమ ఆసియా దేశాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక ఏకీకరణను, అలాగే నిఘా సమాచార మార్పిడి, సైబర్ భద్రత, అంతరిక్షం, డ్రోన్లు, సముద్ర భద్రత వంటి రంగాలలో అభివృద్ధి చెందుతున్న సహకారాన్ని ఆయన పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను కల్నల్ అగర్వాల్ ప్రస్తావిస్తూ, ప్రపంచ ఇంధన సరఫరాలో దాని కీలక పాత్రను, అలాగే ముడి చమురు, ఎల్.ఎన్.జి., ఎల్.పి.జి. కోసం పశ్చిమ ఆసియాపై దేశం గణనీయంగా ఆధారపడి ఉన్నందున, భారతదేశానికి కూడా ఇది ఎంతో కీలకమన్నారు. ఇంధన స్థితిస్థాపకత, అనుసంధానాన్ని బలోపేతం చేస్తూనే, భారత ప్రవాసులు, నావికుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ ఉపన్యాస ముగింపులో, కల్నల్ అగర్వాల్ పశ్చిమ ఆసియాతో భారతదేశ సంబంధాల కోసం షీల్డ్ ("హాం×జుాణ ") ఫ్రేమ్ వర్కును ప్రతిపాదించారు. అవి: భద్రత, మానవత్వమే ప్రథమం, మౌలిక సదుపాయాలు, అనుసంధానం, ఇంధన భద్రత, ఎదురు దెబ్బలను తట్టుకునే శక్తి, వాణిజ్యం, పెట్టుబడుల ద్వారా అనుసంధానాలు, దౌత్యం, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిగా ఆయన విశదీకరించారు. ఈ ఉపన్యాసానికి కె.ఎస్.పి.పి., గీతం విద్యార్థులతో పాటు కె.ఎస్.పి.పి. డీన్, మాజీ దౌత్యవేత్త సయ్యద్ అక్బరుద్దీన్ కూడా హాజరయ్యారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 21**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 106 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవనగర్‌లో ఘనంగా గౌరీ పూజా కార్యక్రమం

**యాదవ కాలనీ వాసుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**



**మల్లంపల్లి (దేవనగర్), సెప్టెంబర్ 21 (మీడియా టుడే)**
వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా దేవనగర్ గ్రామంలోని యాదవ కాలనీ వాసుల ఆధ్వర్యంలో వినాయకునికి ఘనంగా గౌరీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరీదేవికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్న భక్తులు గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. పూజా కార్యక్రమాలతో యాదవ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వినాయకునికి పుష్పాలు, పత్రి, వివిధ రకాల పూజా సామగ్రితో ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. చిన్నారులు, మహిళలు, యువత, కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని యాదవ కాలనీ వాసులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుని ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

# రాజుపేట నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**నాయి బ్రాహ్మణుల ఐక్యత, సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలకు శ్రీకారం**



**రాజుపేట సెప్టెంబర్ 21 ( మీడియా టుడే )** నాయి బ్రాహ్మణ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు వేల్పుగొండ సతీష్ సూచనల మేరకు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు చందర్లపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజుపేట గ్రామ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని నాయి బ్రాహ్మణ సభ్యుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా పగిడిపాల నరసయ్య, అధ్యక్షులుగా చందర్లపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కానూరు సూరిబాబు, ప్రధాన కార్యదర్శిగా వక్కలగడ్డ సుబ్బారావు, అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలకు ఆముదాలపల్లి నారాయణరావు, కోశాధికారులుగా ఆముదాలపల్లి నారాయణరావు, చందర్లపాటి నరహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు నాయి బ్రాహ్మణ కుల ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలోని నాయి బ్రాహ్మణ కుటుంబాల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా సంఘం పేరుతో బ్యాంకు ఖాతాను ప్రారంభించి, ప్రతి నెల సభ్యుల నుంచి కొంత మొత్తాన్ని పొదుపు రూపంలో జమ చేయాలని తీర్మానించారు. భవిష్యత్‌లో నాయి బ్రాహ్మణ సభ్యులకు ఎదురయ్యే సమస్యలు, అత్యవసర అవసరాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఈ నిధులను వినియోగించాలని నిర్ణయించారు. నాయి బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉంటేనే సంఘం మరింత బలోపేతం అవుతుందని, ప్రతి సభ్యుడు సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. నూతన కమిటీ ఏర్పాటుతో రాజుపేట గ్రామంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మరింత చురుగ్గా పనిచేసేందుకు మార్గం సుగమమైందని సభ్యులు పేర్కొన్నారు.

# పదవుల కోసం పార్టీ మారేవారితో కాంగ్రెస్‌కు నష్టమేమీ లేదు

**మల్లంపల్లి మండల సాధనలో జేఏసీ పోరాటం కీలకం**

**తప్పుల తడకల గెజిట్‌ను సరిచేసి పూర్తి మండలంగా ఏర్పాటు చేసిన ఘనత మంత్రి సీతక్కదే**

**మల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎడ్ల అనిల్ రెడ్డి**



**మల్లంపల్లి సెప్టెంబర్ 21 (మీడియా టుడే )** పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలు మారే కొంతమంది నాయకులు వెళ్లిపోవడం వల్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం ఉండదని మల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎడ్ల అనిల్ రెడ్డి అన్నారు. ప్రజల కోసం, మల్లంపల్లి మండల సాధన కోసం నిస్వార్థంగా పోరాడిన కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి అసలైన బలమని ఆయన స్పష్టం చేశారు. మల్లంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. మల్లంపల్లి మండల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు, వివిధ సామాజిక వర్గాలు ఏకమై జేఏసీగా ఏర్పడి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాయని గుర్తుచేశారు. ఆ సమయంలో తాను జేఏసీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించానని తెలిపారు.

**అప్పటి కేసీఆర్ ప్రభుత్వంపై పోరాటం చేసి గెజిట్ సాధించాం**

మల్లంపల్లి మండల ఏర్పాటే లక్ష్యంగా జేఏసీ ఆధ్వ ర్యంలో అనేక ఉద్యమాలు, నిరసనలు నిర్వహించి అప్పటి కేసీఆర్ ప్రభుత్వంపై పోరాటం చేశామని అనిల్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి సాగించిన ఆ ఉద్యమం ఫలితంగానే మల్లంపల్లి మండలానికి గెజిట్ విడుద లైందని తెలిపారు. అయితే అప్పట్లో విడుదలైన గెజిట్‌లో పలు తప్పులు, తడకలు ఉండటంతో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.

**మంత్రి సీతక్క చొరవతో పూర్తి స్థాయి మండలం**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని మల్లంపల్లి మండలానికిసంబంధించిన సమస్యలను పరిష్కరించారని అనిల్ రెడ్డి తెలిపారు. గత గెజిట్‌లోని లోపాలను సరిచేసి, మల్లంపల్లిని పూర్తి స్థాయి మండలంగా ఏర్పాటు చేయడంలో మంత్రి సీతక్క కీలక పాత్ర పోషించారని అన్నారు. మండల సాధన కోసం అప్పట్లో జేఏసీలో కలిసి పనిచేసిన వారిలో ఒకరిద్దరు ప్రస్తుతం బీఆర్ఎస్‌లో చేరినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని ఆయన వ్యాఖ్యానించారు.

**"ప్రజల కోసం నిలబడే కార్యకర్తలే పార్టీకి బలం"**

పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాంగ్రెస్ ఎప్పటికీ గుర్తిస్తుందని అనిల్ రెడ్డి అన్నారు. వ్యక్తిగత పదవులు, రాజకీయ ప్రయోజనాల కోసం వచ్చే వెళ్లే వ్యక్తుల కంటే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే కార్యకర్తలే పార్టీకి నిజమైన బలమని పేర్కొన్నారు. మల్లంపల్లి మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, మంత్రి సీతక్క నాయకత్వంలో మండలానికి మరింత అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తామని ఎడ్ల అనిల్ రెడ్డి తెలిపారు.

# గీతంలో జాతీయ పోషకాహార వారోత్సవాలు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 21 :**
గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ (జీఎస్ఎస్) హైదరాబాదులోని లైఫ్ సైన్స్ విభాగం 'ఆహార శుద్ధి సాంకేతికతల ద్వారా పోషకాహార భవిష్యత్తును తీర్చిదిద్దడం' అనే ఇతివృత్తంతో 'ఫుడ్ టెక్నో ఫెస్ట్ 2026'తో జాతీయ పోషకాహార వారోత్సవాలను జరుపుకుంది. ఈ కార్యక్రమంలో, మైసూరులోని సీఎస్ఐఆర్-సీఎఫ్టీఆర్ఐ మాజీ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి అన్నపూర్ణ సింగ్, 'ఆహార శుద్ధి ద్వారా ప్రపంచ పోషకాహార అవసరాలను తీర్చడం' అనే అంశంపై ప్రసంగించారు. సమతుల్య పోషకాహారం, బాధ్యతాయుతమైన ఫుడ్ ప్రాసెసింగ్, ఆహార నిల్వ, ప్రత్యామ్నాయ ప్రోటీన్లు, విలువ జోడింపు, జీర్ణ వ్యవస్థ పనితీరు (గట్ హెల్త్) ప్రాముఖ్యతలను ఆమె వివరించారు. ఆహార నష్టాన్ని తగ్గించడానికి, ప్రపంచ పోషకాహార సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న ఆహార సాంకేతికతల సామర్థ్యాన్ని వివరించారు. హైదరాబాదులోని హీూచీజు టెక్నికల్ డైరెక్టర్ (పరిశోధన, అభివృద్ధి) దేబాశిష్ మొహంతి, 'వినియోగదారుల ఆధారిత ఉత్పత్తి వ్యూహాలు విభజన, ప్రాధాన్యత విశ్లేషణ' అనే అంశంపై ప్రసంగించారు. వినియోగదారుల అంతర్దృష్టులు, ప్రాధాన్యతల విశ్లేషణ, విభజన, ఉత్పత్తి ధ్రువీకరణ అనేవి సందర్భోచితమైన, సుస్థిరమైన, వాణిజ్యపరంగా విజయవంతమైన ఆహార ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి ఎలా సహాయపడతాయో విడమరచి చెప్పారు. తొలుత, గీతం విశిష్ట ఆచార్యుడు డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ స్వాగతోపన్యాసం చేసి, ఈ కార్యక్రమానికి నాంది పలికారు. జీఎస్ఎస్ విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్లు, నమూనాల తయారీ, వినూత్న ఆహార ఉత్పత్తి అభివృద్ధి పోటీల ద్వారా తమ సృజనాత్మకతను, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు. తద్వారా ఆహార శాస్త్రం, వ్యవస్థాపకతలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, అవకాశాలపై ఆచరణాత్మక అవగాహన పొందారు. ఈ కార్యక్రమాన్ని కన్వీనర్ డాక్టర్ జి. నిహారిక, కో-కన్వీనర్ డాక్టర్ ఎం. సురేంద్ర బాబు పర్యవేక్షణలో ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అధ్యాపకులు సమన్వయం చేశారు.

# రుద్రారం శ్రీ గణేష్ దేవస్థానంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం.. భక్తులకు స్వయంగా వడ్డించిన కాట దంపతులు**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 21 :**
ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం గ్రామంలో గల శ్రీ గణేష్ దేవస్థానం (గణేష్ గడ్డ)లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య దంపతులను ఆశీర్వదించి, తీర్థప్రసాదాలన ౹అందజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. నందిగామ సర్పంచ్ విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు భక్తులకు స్వయంగా అన్నదానం వడ్డించారు.



# మల్లంపల్లి అభివృద్ధికి సీతక్క కృషి: కాంగ్రెస్

### మండల అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరని స్పష్టం చేసిన మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి



**మల్లంపల్లి, సెప్టెంబర్ 21 ( మీడియా టుడే)**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మల్లంపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. మల్లంపల్లి మండల అభివృద్ధికి మంత్రి సీతక్క కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు ఓట్ల కోసం ములుగు జిల్లాకు సంబంధం లేని గ్రామాలను కలుపుతూ మల్లంపల్లి మండలాన్ని ప్రకటించారని శ్రీకాంత్‌రెడ్డి ఆరోపించారు. అనంతరం మల్లంపల్లి మండల సాధన కోసం జరిగిన పోరాటంలో మంత్రి సీతక్క పలుమార్లు ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ములుగు జిల్లాలోని గ్రామాలను కలుపుతూ మండలాన్ని ఏర్పాటు చేయించారని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన స్వర్గీయ కుసుమ జగదీష్ పేరుతో మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేయించడం మంత్రి సీతక్క మానవత్వానికి నిదర్శనమన్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలో తాత్కాలిక భవనాల్లో ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగుతున్నప్పటికీ, శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. నూతన ఎంపీడీవో భవనానికి రూ. 1.70 కోట్లు, నూతన తహసీల్దార్ కార్యాలయ భవనానికి రూ. 2.20 కోట్లు, మండలంలోని సీసీ రోడ్లకు రూ. 3 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో ములుగు జిల్లా ముందంజలో ఉండాలనే లక్ష్యంతో ఎస్టీ గ్రామపంచాయతీలు, తండాల అభివృద్ధికి మల్లంపల్లి మండలానికి రూ. 2.27 కోట్ల నిధులు ప్రకటించిన ందుకు మంత్రి సీతక్కకు మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్‌లో చేరారని ప్రకటించడంపై శ్రీకాంత్‌రెడ్డి స్పందిస్తూ.. పార్టీకి సంబంధం లేని కొందరిని చేర్చుకుని కాంగ్రెస్ నాయకులు చేరారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మల్లంపల్లి మండలం ఏ ఒక్కరి వల్ల ఏర్పడలేదని, అన్ని గ్రామాల ప్రజలు, నాయకులు, మహిళలు చేసిన పోరాటంతో పాటు మంత్రి సీతక్క కృషి ఫలితంగానే మండలం ఏర్పడిందని పేర్కొన్నారు. త్వరలో మల్లంపల్లిలో పోలీస్ స్టేషన్, షాపింగ్ కాంప్లెక్స్, డ్రైనేజీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధి కోసం మంత్రి సీతక్క చేస్తున్న కృషిపై అన్ని గ్రామాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని కొందరు వ్యక్తులు ఇతర పార్టీల్లో చేరినంత మాత్రాన మల్లంపల్లి మండల అభివృద్ధి ఆగదని శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ల్యాద శ్యామ్‌రావు, మండల సర్పంచులు రమణారెడ్డి, కార్తీక్, రాంమోహన్‌రెడ్డి, రాజేందర్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ అధ్యక్షుడు రవిబాబు, రాంరెడ్డి, పోనుగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిజెఎఫ్ మహాసభలకు మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణకు ఆహ్వానం

### 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలు -డిజెఎఫ్ కృషిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే

**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 21 :**

అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం (డిజెఎఫ్) 11వ రాష్ట్ర మహాసభలకు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణను డిజెఎఫ్ నాయకులు ఆదివారం ఆహ్వానించారు. పటాన్‌చెరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం డిజెఎఫ్ నాయకులు చేస్తున్న కృషిని అభినందించారు. అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న డిజెఎఫ్ రాష్ట్ర మహాసభలకుహాజరవుతానని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం అభినందనీయమన్నారు. దళితుల జీవితాల్లో విద్య కీలకమైన మార్పును తీసుకువస్తుందని పేర్కొన్న ఆయన, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని డిజెఎఫ్ నాయకులకు సూచించారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ రాష్ట్ర



అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయ్ రాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రామని అశోక్, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

### తాత్కాలిక విద్యుత్ వైర్లతో ప్రమాదకర పరిస్థితులు.- ప్రజావాణి లో అధికారులకు స్థానికుల వినతి



**అడవిదేవులపల్లి సెప్టెంబర్ 21**
**మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో )**

అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని పాత ఐసర్ బంక్ ఎదురుగా, గ్రానైట్ బండల డిపో వెనుక భాగంలో ఉన్న రెండు ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి శాశ్వత విద్యుత్ సరఫరా కల్పించాలని ఇందిరమ్మ లబ్ధిదారులు మండల కేంద్రం లోని సోమవారం జరిగిన ప్రజా వాణి కార్యక్రమం లో ఎంపీడీఓ హం దానికి వినతిపత్రం అందజేశారు.. రెండు ఇళ్లకు విద్యుత్ మీటర్లు ఉన్నప్పటికీ స్తంభాలు ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ఒక ఇంటి యజమాని ప్రస్తుతం బొంగులతో తాత్కాలికంగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ వినియోగిస్తున్నారు. గాలులు, వర్షాల సమయంలో ఈ తాత్కాలిక ఏర్పాటు కూలిపోయే ప్రమాదం ఉండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో ఇంటికి విద్యుత్ స్తంభం లేకపోవడంతో ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు కాలేదని పేర్కొన్నారు. ఇళ్లలో చిన్నపిల్లలు, వృద్ధులు నివసిస్తున్న నేపథ్యంలో తాత్కాలిక విద్యుత్ వైర్ల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రెండు, మూడు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఇరు ఇళ్లకు శాశ్వత విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యనుఅత్యవసరంగా పరిష్కరించాలని వినతిపత్రం లో విజ్ఞప్తి చేశారు.

# రైతుల ధర్నాతో దద్దరిల్లిన జమ్మిచెడు (గద్వాల)

**- రైతులకు అండగా బీ=ూ పార్టీ - రైతులకు నీరు ఇచ్చేవరకు వరకు పోరాడుతాం...**

**రైతులకు వెంటనే నీరు విడుదల చేయాలని రైతులతో కలిసి,రోడ్డుపై బేటాయించి,ధర్నా చేసి,పెద్ద ఎత్తున నిరసన తెలిపిన మాజీ జడ్పీటీసీ**

**బాసు శ్యామల హనుమంతు నాయుడు**

**గద్వాల జిల్లా మీడియా టుడే**
**ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 21)**

గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మి చెడు దగ్గర రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ. గద్వాల – కర్నూల్ ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులు రైతులతో కలిసి వరి నాట్లను పట్టుకొని బేటాయించి ధర్నా చేసి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. 24 గంటల్లోపు రైతులకు నీళ్లు ఇస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. అంతక ముందు కలెక్టరేట్ నుంచి జమ్మిచేడు వరకు రైతులతో కలిసి ర్యాలీగా వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూరాల కుడి కాలువల గేట్లను ఎందుకు మూసి వేశారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బాసు శ్యామల డిమాండ్ చేశారు రైతులకు తక్షణమే జూరాల నీటిని విడుదల చేయాలని కోరారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను పక్కనపెట్టి నీటిని ఆంధ్రా ప్రాంతాలకు తరలిస్తున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర రైతుల నోట్లో మట్టి కొట్టి నీటిని ఆంధ్రాకు ధారాదత్తం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రపంచ పటాలు పరిశీలించండి జూరాల నుంచి నీళ్లు ఎందుకు ఇస్తలేరాని వారు ప్రశ్నించారు. మీ గురువు చంద్రబాబు నాయుడు కళ్ళలో ఆనందం చూడడం కోసమా అని నిలదీశారు. పాలమూరును పండబె డుతున్న పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి అని అన్నారు. మన నీటిని మనం వాడుకోవడానికి నిర్బంధాలా? ఎవరి కోసం మీరు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించేది అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కోసమా లేక చంద్రబాబు నాయుడు కోసమా అని నిలదీశారు.



తక్షణమే జూరాల గేట్లను ఎత్తి రైతులకు నీళ్లు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులు ఉద్యమిస్తారని అప్పుడు రేవంత్ సర్కార్ మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. రైతులకు జూరాల నుంచి నీటిని విడుదల చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాగలిగిద్దలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి

### ప్రజావాణిలో KVPS జిల్లా సహాయ కార్యదర్శి గణపతి వినతి



**నాగలిగిద్ద:** మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) ఏర్పాటు చేయాలని ఖ్వూలా జిల్లా సహాయ కార్యదర్శి లిగణపతిలి సోమవారం ప్రజావాణిలో అధికారులను కోరారు. ఎస్ గణపతి మాట్లాడుతూ మండలంలోని లికరస్‌గుత్తి గ్రామంలోనే PHC, CHC ఆసుపత్రులు రెండూ ఉన్నాయనిలి, దీంతో నాగలిగిద్ద మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నాగలిగిద్ద మండల కేంద్రంలో లికొత్తగా ్రాఎజ ఏర్పాటు చేస్తేలి నాగలిగిద్దతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నాగలిగిద్దలో PHC ఏర్పాటు చేయాలని గణపతి సంతోష్ కోరారు.

## రామాపురం రామాలయం వీధిలో గణేష్ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



**చిలుకూరు సెప్టెంబర్ 21 (మీడియా టుడే-:)**

చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో సోమవారం రామాలయం వీధిలో శ్రీ సీతారాముల కళ్యాణ మండపం దగ్గర ఉన్న గణేష్ విగ్రహం వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి సందర్భంగా మహానదాన కార్యక్రమం జయప్రదంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు దాతలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## లడ్డు వేలం పాటలో 1,22,221/- రూపాయలకు దక్కించుకున్న నిలిగొండ రాంప్రసాద్ గౌడ్

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 21**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నెమలి కాలువ గ్రామంలో భజరంగ్ ధళ్ శివసేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డును వేలం పాటలో నిలుగొండ రాంప్రసాద్ గౌడ్ 1,22,221/- రూపాయలకు లడ్డు ప్రసాదం దక్కించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం లో వంగాల వాసుదేవ్ గౌడ్, వెంకన్న గౌడ్, కొంతం లక్ష్మణ్ గౌడ్, నిలుగొండ ముత్యాలు గౌడ్, రామాంజనేయులు గౌడ్ , ఆనంద్ గౌడ్ , వెంకటేష్ గౌడ్ , నాగరాజు గౌడ్ , వెంకటరాజు గౌడ్ , రవికిరణ్ గౌడ్ , సాయికిరణ్ గౌడ్ , మాజీ సర్పంచ్ బిక్షపతి గౌడ్, రేగు మల్లేశం, సర్పంచ్ సునీత యాదయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ భజరంగ్ దళ్ శివసేన యూత్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులన వెంట వెంటనే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) సెప్టెంబర్ 21, 2026**

ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగూర తోట విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

**మీడియాటుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 21**



సైదాపూర్ మండల కేంద్రంలోని కొలువుదీరిన గణనాథుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రోజు సోమవారం మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం (గౌరీ దేవికీ) అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు. గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గణపతి నవరాత్రులు కేవలం పూజలకే పరిమితం కాకుండా భక్తి భావాన్ని, మహిళల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం పాల్గొన్న మహిళలకు తీర్థప్రసాదాలు, కుంకుమ, పసుపు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు లక్ష్మి, వినోద, పద్మ, కనకవ్వ, శ్రీలత, పద్మ, లావణ్య, కృష్ణవేణి, అపర్ణ, స్వరూప, అంజలి,భైరవేణి కుమారస్వామి, బోళ్ళ రమేష్, కటోజు శ్రీనివాస్, అనగోని కార్తీక్,అనగోని అఖిల్,అనగోని ప్రశాంత్, తోటి అజయ్,అనగోని వంశీ, కడారి హరీష్,కడారి అరవింద్,కటోజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లడిక్లరేషన్.అమలుచేయాలి

## కెవిపిఎస్ జిల్లాఉపాధ్యక్షుడు -పాపిట్ల సత్యనారాయణ



**నేలకొండపల్లి సెప్టెంబర్ 21 మీడియా టుడే ప్రతినిధి** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేవెళ్ల డిక్లరేషన్ ను తక్షణమే అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. నేడు ఖమ్మంలోని మంచి కంటి ఫంక్షన్ హాల్ లో జరిగే కెవిపిఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మండల ంలోని ముఠాపురం, మండ్రాజుపల్లి, బోదులబండ, పైనంపల్లి, భైరవునిపల్లి నేలకొండపల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికలకు ముందు చేవెళ్ల డిక్లరేషన్ లో ఎస్సీల సంక్షేమ అభివృద్ధి కోసం అనేక హామీలు ఇచ్చి నేడు అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. ఎస్సీ జనాభా దామాషా ప్రకారం 18 శాతం రిజర్వేషన్లు పెంపు అంబేద్కర్ అభయహస్తం, ఎస్సీ కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ పక్కా ఇళ్ల పథకం, ఇంటి స్థలాలు లేని ప్రతి దళితులకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల ఆర్థిక సాయం, గత ప్రభుత్వం గుంజుకున్నా ఎస్సీ అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా యజమాని హక్కులు కల్పించి ఇవ్వడం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీల ఉపాధి కొరకు ప్రతి ఏడాది ఎస్సీ కార్పొరేషన్కు 750 కోట్లు కేటాయించడం వంటి అనేక హామీలను తుంగలో తొక్కిందన్నారు. అధికారం చేపట్టి మూడేళ్లు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హామీలు అమలు చేయాలని లేనియెడల దళితులందరినీ ఐక్యం చేసి ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.నేటి కెవిపిఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి సంఘం రాష్ట్ర నాయకులు హాజరవుతున్నందున కార్యకర్తలు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొట్టపెంజర స్టాలిన్, పొట్టపెంజర బాబు, దేవపొంగు ఆంబోతు, పొట్టపెంజర నగేష్, వెంకయ్య, సిల్వరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం తప్పదు

## రైతుల సమస్యలు పట్టని ఎమ్మెల్యే

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (సెప్టెంబర్ 21)**
జూరాల ప్రాజెక్టు ఆయకట్ట కింద రైతులు సాగుచేసిన వరి పంట చేతికి వచ్చే సమయానికి నీరు లేక ఎండిపోయే పరిస్థితి దాపురించిందని వెంటనే కాల్వలకు నీటిని వదిలి రైతులను ఆదుకోవాలని బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధరెడ్డి డిమాండ్ చేశారు. జమ్మిచేడు గ్రామ దగ్గర రైతులు రహదారి దిగ్బంగం చేసి జూరాల నీళ్లు విడుదల చేయాలని రైతుల చేస్తున్న ధర్నాకు మద్దతు గా బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణమ్మ గతంలో రిజర్వాయర్లు ఏర్పాటు చేయించి జూరాల డ్యాం ద్వారా నీటిని వదిలేందుకు అన్ని ఏర్పాట్లు చేసిన నేడు రిజర్వాయర్లలో నీరు లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులు పంటలు సాగు చేసి సరైన వర్షాలు లేక నీటి కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వం మాత్రం చుక్కనీరు కాలువలకు వదలడం లేదని దీంతో అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు.గద్వాల ఎమ్మెల్యే రైతులు చేసే నిరసనకు ఏమాత్రం స్పందించకుండా వరి పంట ఎందుకు వేశారని ఎదురు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. రైతులు పడుతున్న కష్టాలను ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ముఖ్యమంత్రికి కనిపించడం లేదా అని ఆమె ప్రశ్నించారు.రైతులకు వారం లో 3 రోజులు పాటు నీరు వదిలితే వరి పంటకు నీరు సరిపోతుందని వెంటనే నీటిని విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.5 గంటలు అయినా కూడా జమ్మి చెడు దగ్గర రైతులు ధర్నా విరమించకపోవడంతో అధికారులు వచ్చి 24 గంటలు సమయం ఇవ్వాలని కోరడంతో బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి రైతులతో మాట్లాడి 24 గంటలు నీళ్లు విడుదల చేయని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామనిఅన్నారు రైతులకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఆమె తెలిపారు ఈ



కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వేంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి,కౌన్సిలర్ శాలన్న, బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి, రజక నరసింహ, శ్రీమన్నారాయణ గాంజా సాయి కుమార్, మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకితభావంతో సేవలందించిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం - సీఎం రేవంత్ రెడ్డి



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 21:**
తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకిత భావంతో సేవలందించిన దివంగతలింగాల కేదారి, ఆయన భార్య దివంగత శ్రీమతి పుష్పలత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (చజవీ=ఖీ) నుంచి రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో లింగాల కేదారి, పుష్పలత అంకిత భావంతో అందించిన సేవలను ముఖ్యమంత్రి గారు గుర్తు చేసుకున్నారు. కేదారి దంపతులు ఒక సాధారణ హోటల్ నడుపుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, వృథా చేయకూడదని అవగాహన కల్పిస్తూ, సమాజం పట్ల ఎంతో బాధ్యతగా నడుచుకున్నారు. ఉద్యమ సమయంలో వీరు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారు .హనుమకొండలోని శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న, ఆయన భార్య పుష్పలత 2026 సెప్టెంబర్ 10న జరిగిన ఒక విషాదకర సంఘటనలో మృతి చెందారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి చజవీ=ఖీ నుంచి సీఎం ఓఎస్డీ రూ. 10 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. మంజూరైన ఆర్థిక సాయాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్ ను ఆదేశించారు. లితెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో అదృశ్యమైన మండల రాజు కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన మండల సమ్మిరెడ్డి గారి కుమారుడు మండల రాజు (34) 20.06. 2013న ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమయ్యాడు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విజ్ఞప్తి మేరకు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.తెలంగాణ ఉద్యమంలో మండల రాజు చురుకుగా పాల్గొన్నారని, ఈ క్రమంలో ఆయన అరెస్టై చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్బంధించబడ్డారని, ఆ తర్వాత కాలంలో అదృశ్యమయ్యాడని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొన్నారు. మండల రాజు తన వృద్ధ తల్లిదండ్రులకు ఏకైక కుమారుడని, ప్రస్తుతం వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రోజువారీ జీవనోపాధికి ఎలాంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ అమరవీరుల కోటా కింద మానవతా దృక్పథంతో ఆయన తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామానికి చెందిన మండల సమ్మి రెడ్డికి రూ. 5 లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

# కరెంటు కోతలు లేని విద్యుత్ ని అందించి రైతాంగాని ఆదుకోవాలి




**సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 21. మీడియా టుడే**
వర్షాభావ పరిస్థితులతో రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, బావులు, మోటార్ల ఆధారంతో వ్యవసాయం చేస్తున్న రైతాంగానికి నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అధికారులను కోరారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం డి ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డి ఈ రామ్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ ఎలినో ప్రభావంతో వర్షాలు లేక పంటలు దెబ్బతింటున్న సమయంలో కనీసం బోర్ల కింద సాగు చేసుకుంటున్న రైతులకైనా నిరంతర విద్యుత్ అందించి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉందన్నారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ కోతలు విధించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. వరి పొలాలు కళ్లముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎకరానికి యాభై వేల పైన పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తున్నారని, విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి ఆత్మహత్యలకు దారితీస్తుందని వాపోయారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా తో పాటు ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ లైన్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. పంటలు చేతికొచ్చే దశలో విద్యుత్ కొతలతో రైతులు నష్టపోవడం అత్యంత బాధాకరమన్నారు. పంటలు ఎండిపోతే వారి కుటుంబాల సంక్షోభంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా డిఇ మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ను అందించి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి, పాశం వీరబాబు, కార్మిక నాయకులు వట్టేపు సైదులు, గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు భూక్య పాండు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పోసినబోయిన హుస్సేన్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ బాలు నాయక్, రైతు సంఘం నాయకులు కందుల సుందరమవులేశ్వర్ రెడ్డి జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాశం వెంకటనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు యానాల సోమయ్య, పారేపల్లి శ్రీను, దిద్దికుంట్ల పురుషోత్తంరెడ్డి, దిద్దకుంట్ల రామిరెడ్డి, పిఎన్ఎమ్ రాష్ట్ర నాయకులు తురక వీరయ్య, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిట్టల నాగేశ్వరరావు, పంగా వెంకటి, నకినబోయిన షంబయ్య, గోవిందు, రేపాకుల వీరస్వామి, ఎల్లంశెట్టి వీరాస్వామి, యానాల బిక్షమయ్య, ముసిని షంబయ్య, వట్టికూటి నాగేశ్వరరావు, తంగళ్ళ గోపరాజు మూడురీ నరసింహచారి, దుగ్గి సాయి, చందాల బిక్షం, సిద్దల వెంకటయ్య, బద్దుల సైదులు, గుండు సైదులు,వినోద్, రాము, శంభయ్య, నరేష్, ఐతగాని వెంకటేశ్వర్లు, భూక్య సైదా తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేట నూతన తహశీల్దార్‌గా రవీందర్ బాధ్యతల స్వీకరణ



**ములుగు(గోవిందరావుపేట) సెప్టెంబర్ 21 ( మీడియా టుడే):**
గోవిందరావుపేట మండల నూతన తహశీల్దార్ (వీ=ా)గా రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు, రెవెన్యూ సేవల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తానని తెలిపారు.

# గద్వాల ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులకు నూతన బస్సు వితరణ

**మంచి మనసున్న మనిషి 35 లక్షల రూపాయలు వ్యయంతో ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులకు నూతన బస్సు ను వితరణ చేశారు..**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 21)**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా దాత సహకారంతో నర్సింగ్ కళాశాల విద్యార్థులకు నూతన బస్సు ను వితరణ చేయడం జరుగుతుంది.ఎమ్మెల్యే సతీమణి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు నూతన బస్సులో ఎమ్మెల్యే దంపతులు విద్యార్థులతో కలిసి ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండలంలో ప్రజావాణి




**మల్లంపల్లి, సెప్టెంబర్ 21 ( మీడియా టుడే ):**
ములుగు జిల్లా మల్లంపల్లి మండల ప్రజా పరిషత్ (వీ్రా) కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన 17 మంది అధికారులు హాజరై ప్రజల నుంచి 10 వినతిపత్రాలు, ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# బోరు మోటార్లు, కేబుల్ వైర్ల చోరీకి అడ్డుకట్ట

**కల్వకుర్తి--ఊరుకొండ ప్రాంతాల్లో వరుస చోరీలు**

**నేపాల్‌కు చెందిన నిందితుడి అరెస్టు.. మోటారు, 500 మీటర్ల కేబుల్ వైర్ స్వాధీనం**




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 21**
కల్వకుర్తి, ఊరుకొండ మండలాల పరిసర ప్రాం తాల్లో గత నెల రోజు లుగా రైతుల వ్యవ సాయ పొలాల వద్ద రాత్రివేళ జరుగుతున్న బోరు మోటార్లు, కేబుల్ వైర్ల చోరీలకు పోలీసులు అడ్డుకట్ట వేశారు. ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు అనుమానిస్తున్న నేపాల్‌కు చెందిన కృష్ణ దామి అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.రైతుల పొలాల్లో అమర్చిన బోరు మోటార్లతో పాటు విద్యుత్ కేబుల్ వైర్లను రాత్రి వేళల్లో అపహరిస్తూ వాటిని తరలిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించినట్లు సమాచారం. నిందితుడి నుంచి ఒక బోరు మోటారు, సుమారు 500 మీటర్ల కేబుల్ వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గత కొంతకాలంగా వ్యవసాయ పొలాల వద్ద మోటార్లు, కేబుల్ వైర్లు చోరీకి గురవుతుండటంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేపట్టి నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారుఅనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి .భీమ్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ కురుమూర్తి తెలిపారు.

# రేగొండలో చిన్నారిని ఆశీర్వదించిన ఏడునూతుల నిషీధర్ రెడ్డి



**భూపాలపల్లి/ రేగొండ మీడియా టుడే సెప్టెంబర్ 21**

రేగొండ మండల కేంద్రంలో రాచకొండ సారయ్య--రాజమణి గార్ల మనవరాలి 21వ రోజు కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాద్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు ముష్క నరేందర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పెండేల రాజు , మండల ప్రధాన కార్యదర్శి తూర్పటి మల్లేష్ , చల్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలు

## భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 21**

:గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని, ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది చేపట్టిన ప్రతి కార్యం ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా ఆశీర్వదించాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు.గత ఏడు రోజులుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శోభాయాత్రను ప్రారంభించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని డప్పు వాయిద్యాల నడుమ కోలాటాలు, ఆటపాటలతో గణనాథునికి వీడ్కోలు పలికారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడంలో సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ లు, సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీఆర్‌సీ యూత్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి పైగా అన్నప్రసాద వితరణ

**- పెంటారెడ్డి కాలనీలో ఘనంగా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు, కాలనీవాసులు**



**ఉప్పల్, సెప్టెంబర్ 21(మీడియా టుడే):**

పెంటారెడ్డి కాలనీలో పీఆర్‌సీ యూత్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి పైగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌సీ యూత్ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, కాలనీవాసులు, స్థానిక ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పీఆర్‌సీ యూత్ సభ్యులు తలారి మధు, సురేంద్ర నాయుడు, రామకృష్ణ రాజు, ముత్యమాచారి, సంపత్ రెడ్డి, నవీన్, గిరి, లింగయ్య, అజయ్, జీవన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత

**- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 21:**

మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం మనందరి సామాజిక బాధ్యత అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు.సోమవారం రోజు స్వచ్ఛతా హి సేవా - 2026 కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ చెత్తను వేరు చేసే అలవాటును అలవర్చుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తను వేరు వేరుగా గుర్తించి డంపింగ్ యార్డుకు తరలించాలని కోరారు.స్వచ్ఛ కొడకండ్ల - సుందర కొడకండ్ల గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ భారతి , కళాశాల ప్రిన్సిపాల్ ముది శేఖర్ , జీపీ కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించడంలో అధికారుల విఫలం

**ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి**

**అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి, ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇవ్వాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య , మద్దాల ప్రభాకర్ డిమాండ్**



**మీడియా టుడే ఎర్రుపాలెం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు అందించే ఫిర్యాదులకు సమస్యలు వెంటనే పరిష్కారం చూపాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎర్రుపాలెం మండలం పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదులూరులతో కలిసి మండల పరిషత్ కార్యాలయం సూపర్డెంట్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ప్రజావాణి అధికారిక వెబ్సైట్ ద్వారా డిజిటల్ రూపంలో ఫిర్యాదులు నమోదు కౌంటర్ ఏర్పాటు చేసి ఫిర్యాదుదారుల సమస్యలకు తప్పనిసరిగా రసీదులు అందించాలని అధికారులకు సూచించారు. అర్జీదార్లకు ఒక నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించి ఆలోపు ఫిర్యాదుదారుల సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని కోరారు. ఫిర్యాదారులకు అధికారులు జవాబుదారితనంగా ఉండాలన్నారు. ప్రజావాణికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు డుమ్మా కొడుతున్నారని, మండల అధికారులు ప్రజావాణికి హాజరు కావడం లేదని, వచ్చిన హాజరు వేసుకొని బయటకు వెళ్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేయటానికి వచ్చిన వారికి అర్జీలు ఎవరికి అందించాలో తెలియక గందరగోళానికి గురవుతున్నారని తెలిపారు. అధికారులు ప్రజావాణికి హాజరు కాకపోతే ఫిర్యాదుదారులు వినతి పత్రాలు ఎవరికి సమర్పించాలి, సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని ప్రశ్నించారు. ప్రజావాణికి మొక్కుబడిగా వస్తున్న అధికారులు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్న ప్రజావాణిలో సమస్యలు పరిష్కారం కావటం లేదని అందుకే ఫిర్యాదారులు ప్రజావాణికి రావడానికి ఇష్టపడలేదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశం అధికారులకు లేదని ప్రజావాణిలో అర్జీలు సమర్పించిన ఒక్కొక్క ఫిర్యాదారుడు నాలుగు నెలలు పర్యాయం ప్రజావాణి చుట్టూ అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త గోపవరం,మీనవోలు, రేమిడిచర్ల,పెద్ద గోపవరం తదితర గ్రామస్తులు అర్జీలు సమర్పించి నెలల తరబడి కావస్తున్న సంబంధిత శాఖ అధికారులు స్పందించడం లేదని ఫిర్యాదారులు వాపోతున్నారు .అట్టి వారిపై ప్రభుత్వం విధులు యడల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు షేక్ నాగులమీర, దివ్వెల వీరాంజనేయులు, షేక్ గాలిబ్ ,గొబ్బూరి కృష్ణం రాజు ,ధర్మయ్య, నాగేశ్వరరావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి కేబుల్ కార్యాలయానికి కన్నం!

**తాళం పగులగొట్టి విలువైన పరికరాల అపహరణ**

**ల్యాప్‌టాప్, ఓటీడీఆర్, డిజిటల్ మీటర్‌తో పాటు రూ.5 వేల నగదు చోరీ**

**ఉద్యోగి కొప్పుల ప్రమోద్ కుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు - సుమారు రూ.2 లక్షల నష్టం.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**మీడియా టుడే - కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధిసెప్టెంబర్ 21**

కల్వకుర్తి: పట్టణంలోని కేబుల్ కార్యాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. కార్యాలయానికి సంబంధించిన అద్దెకు ఇచ్చే కాళీ గది తాళాన్ని కూడా పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు ఖాళీ గదిలో ఏమి దొరకపోయేసరికి కేబుల్ ఆఫీస్ రూమ్ లోకి వెళ్లి విలువైన పరికరాలతో పాటు నగదును అపహరించిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది.కేబుల్ కార్యాలయంలో పనిచేస్తున్న నాప శివకుమార్, గోరేటి మురళి సోమవారం ఉదయం రోజువారీగా సుమారు 8.50 గంటలకు కార్యాలయానికి వెళ్లారు. అప్పటికే గది తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. వెంటనే కార్యాలయ నిర్వాహకుడు కొప్పుల ప్రమోద్‌కుమార్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందికొప్పుల ప్రమోద్ కుమార్‌కార్యాలయంలో తనిఖీ చేయగా లెనోవా ల్యాప్‌టాప్, ఓటీడీఆర్ పరికరం, డిజిటల్ మీటర్‌తో పాటు ఇతర పరికరాలు కనిపించలేదు. అలాగే కార్యాలయంలో ఉంచిన రూ.5 వేల నగదును కూడా గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు సిబ్బంది తెలిపారు. చోరీకి గురైన వస్తువుల విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఆధారాల సేకరణచోరీ జరిగిన ప్రాంతాన్ని కార్యాలయంలోకి దుండగులు ఏ సమయంలో ప్రవేశించారు? ఎంతమంది ఉన్నారు? చోరీ అనంతరం ఏ మార్గంలో వెళ్లారు? అనే అంశాలపై విచారణ చేపట్టారు. అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలిస్తూ నిందితుల ఆచూకీ కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.నిర్వాహకుడి కొప్పుల ప్రమోద్ కుమార్ ఫిర్యాదుతో కేసు నమోదుకార్యాలయ నిర్వాహకుడు కొప్పుల ప్రమోద్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. చోరీకి గురైన వస్తువుల వివరాలను నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. త్వరలోనే నిందితులను గుర్తించే దిశగా పోలీసులు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - 40 మందికి ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 21**

ఇన్‌పుట్ డీలర్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్ల (డీఏఈఎస్ఐ ) కోర్సు జిల్లాలోని 40 మంది అభ్యర్థులు పూర్తి చేసుకోగా, వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సోమవారం సర్టిఫికెట్లు పంపిణీ చేసి, అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. డీఏఈఎస్ఐ కోర్సు, లేదా ఇన్‌పుట్ డీలర్ల కోసం డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్, వ్యవసాయంలో ఇన్‌పుట్ డీలర్ల సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఒక సంవత్సరం డిప్లొమా ప్రోగ్రామ్ రూపొందించి, మేనేజ్ సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఏఎంఈటీఐ వారి నుంచి శాస్త్రవేత్తలు, అర్హత కలిగిన నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణా అందించారని తెలిపారు.వ్యవసాయ ఉత్పాదకతలో నేల ఆరోగ్యం - దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం , ఇంటిగ్రేటెడ్ తెగులు నిర్వహణ పద్ధతులను నేర్చుకోవడం, వ్యవసాయ పనిముట్లు- పరికరాలు .యంత్రాలపై పరిచయం, విస్తరణ విధానాలు- పద్ధతులు . రైతులతో సమర్థవంతంగా సంభాషించడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, విత్తన ఉత్పత్తి - నిర్వహణను అర్థం చేసుకోవడం, నీటిపారుదల పద్ధతులను నేర్చుకోవడంపై శిక్షణ అందించారని వివరించారు. ఈ కోర్సు విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేసి, రైతులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్**



**నిజామాబాదు సెప్టెంబర్ 21 (మీడియా టుడే ప్రతినిధి):**

: నీటి పారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటి పారుదల ప్రాజెక్టులకు అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. అయితే విడుదలైన నిధుల్లో సింహభాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు అందించకపోవడం పట్ల ఒకింత చేరకపోవడం ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిధులు చాలకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోతే ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.భూసేకరణపనులకుప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని సకాలంలో భూసేకరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ భుజంగరావు, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఏకగ్రీవంగా గ్రామ నూతన అధ్యక్షులు,కార్యదర్శి ఎన్నిక



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే సెప్టెంబర్ 21: రామన్నపేట,ప్రతినిధి**
సోమవారం రోజు మునిపంపుల గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశం లో మండల నాయకుల ఆధ్వర్యంలో గ్రామ నూతన అధ్యక్షులు గా యాదాసు యాదయ్య కార్యదర్శి గా కమ్మంపాటి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నా ఎన్నికకు సహకరించిన మండల నాయకులు గ్రామపార్టీ నాయకులకు కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదములు అని వారు తెలిజేశారు.

## ప్రతివిద్యార్థిచదువుతో పాటు మొక్కలునాటాలి

**ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారిడాక్టర్ఎన్.శ్రీనివాసరావు**




**నేలకొండపల్లి సెప్టెంబర్21 మీడియా టుడే ప్రతినిధి**
ప్రతీ విద్యార్థి చదువుతోపాటు బాధ్యతగా మొక్కలు నాటాలని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె శ్రీనివాసరావు ఇతర అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు తప్పకుండా తమ ఇంటి ఆవరణలో, కళాశాల ఆవరణలో ఒక్కొక్క మొక్కనైనా నాటాలని సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే శ్రీనివాసరావు, లైబ్రరియాన్ ఎం గోపాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల పనితీరు బలోపేతం చేయాలి



**ఖానాపూర్ మండలం సెప్టెంబర్ 21,మీడియా టుడే.**
వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో 17వ చైతన్య మండల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో హాజరై మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ గుంతల నిర్మాణం, మ్యాజిక్ ఇంకుడు గుంతల ఏర్పాటు, గ్రామ సంస్థల భవనాల నిర్మాణ స్థితిగతులు, గ్రామ సంస్థల సమూహాల పనితీరు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ఆన్‌లైన్ వేదిక ద్వారా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పురోగతిని కూడా పరిశీలించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా గ్రామ సంస్థల స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో సూచించారు. మహిళా సంఘాల పనితీరును మరింత బలోపేతం చేసి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు.సమావేశంలో ఖానాపూర్ సర్పంచ్ దాసరి రమేష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి, సహాయ ప్రాజెక్టు అధికారి రామాదేవి, అన్ని గ్రామ సంస్థల సహాయకులు, గ్రామ సంస్థల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

**మున్సిపల్ చైర్ పర్సన్ బిజీన బాలమణి భాస్కర్**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు21(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమం.. ఇలా మూడు దశల ఉద్యమాల్లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు.దేశ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని, పద్మశాలి సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే బాపూజీకి అందించే నిజమైన నివాళి అని చైర్‌పర్సన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు చింతకింది మురళి, హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది రంగ, సెక్రటరీ గాడిపెల్లి రమేష్, చింతకింది సత్యనారాయణ, రచ్చ హనుమంతు, రేగోటి వెంకటేష్, గొట్టిపాముల నరసింహులు, చింతకింది సిద్ధులు, బిర్రు వెంకటేష్, బేతి సత్యం, చిట్టిమిల్ల కృష్ణ, బేతి వెంకటేష్, చంద్రశేఖర్, భేతి రవి, చింతకింది గిరిప్రసాద్, ఆంజనేయులు, నాగరాజు, గుజ్జ మనోహర్, బింగి శీను, గుజ్జ పాండు, బిర్రు నాగులు తదితర చేనేత కళాకారులు, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలి

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. -2026--27లో భూసేకరణకు రూ.6 వేల కోట్ల నిధులు విడుదల.**

**ఇప్పటికే రూ.2,550 కోట్లు విడుదల.. లబ్ధిదారులకు పరిహారం చేరేలా చర్యలు చేపట్టాలి.**

**అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలి.**

**భూసేకరణకు ప్రత్యేక అధికారులను నియమించి, ప్రతి వారం పురోగతిపై సమీక్షించాలి.**

**రైతులతో సంప్రదింపులు జరిపి నిబంధనల ప్రకారం, మార్కెట్ విలువకు సమీపంగా పరిహారం అందించాలి.**

**నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్.**



**ములుగు జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్21 (మీడియా టుడే)**
రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, డి ఎఫ్ ఓ వికాస్ మీనా తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు.జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు.భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారురాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, ఇతర పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ కృష్ణ వేణి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.**


**శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా సెప్టెంబర్21(మీడియా టుడే)**
ఈ నెల 23న నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి గుర్తించిన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను అంచనా వేసి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బారికేడ్లు, విద్యుద్దీపాలు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరాలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడంతోపాటు గజ ఈతగాళ్లు, రక్షణ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో సామర్థ్యానికి మించి ప్రజలు గుమిగూడకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఊరేగింపులు నిర్ణీత మార్గాల్లో, నిర్ణీత సమయాల్లో కొనసాగేలా ఉత్సవ కమిటీలకు ముందస్తు సూచనలు ఇవ్వాలన్నారు.నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యుత్ తీగలు, స్తంభాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు రెప్పపాటు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యామ్నాయ విద్యుత్ దీపాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.జలాశయాలు, చెరువులు, వాగుల వద్ద నీటి పరిస్థితులను నీటిపారుదల, మత్స్య శాఖల అధికారులు పరిశీలించాలని తెలిపారు. నిమజ్జనానికి అనువైన ప్రదేశాలను నిర్ధారించి అవసరమైన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారులు, వృద్ధులు నీటి ప్రదేశాల సమీపానికి వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి నిమజ్జన ప్రాంతంలో వైద్య సిబ్బంది, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పూర్తి సంసిద్ధతతో ఉండాలన్నారు .అన్ని మండలాల్లో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిం చాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ వారి సహకారంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు,తహసీల్దార్లు, ఎంపిడిఓ శ్రీబ తమ పరిధిలోని నిమజ్జన ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయు తంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని, అత్యవసర సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.నిమజ్జనం పూర్తయిన వెంటనే వ్యర్థాలను తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని పురపాలక, పంచాయతీ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు.లోటుపాట్లకు తావులేకుండా రెవెన్యూ, పోలీసు, పురపాలక, పంచాయతీ, మత్స్య, గనులు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, భూగర్భ జల, రహదారులు భవనాలు, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఆర్డీవో కృష్ణవేణి, ములుగు పురపాలక కమిషనర్, జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి, గనులు భూగర్భ శాస్త్ర శాఖ సహాయ సంచాలకుడు, సహాయ కార్మిక అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డీఎస్పీ డీసీఆర్బీ, జిల్లా అగ్నిమాపక అధికారి, భూగర్భ జల శాఖ ఉప సంచాలకుడు, రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజినీర్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా నీటిపారుదల అధికారి, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, పోలీస్ స్టేషన్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాచిలేశ్వర్ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో బీర్ల అయిలయ్య దంపతుల ప్రత్యేక పూజలు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు21(మీడియా టుడే):**
నార్సింగి పరిధిలోని మంచిరేవుల మాచిలేశ్వర్ శ్రీ వీరభద్రస్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తన సతీమణి బీర్ల అనితతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి, శ్రీ వీరభద్రస్వామి వారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,బీర్ల అనితకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య దంపతులు స్వామివారిని ప్రార్థించారు.

## 50 ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ మురహరికి ఘన సన్మానం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు21 (మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజలకు ఐదు దశాబ్దాలుగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ చింతకింది మురహరికి వైద్య పండిత అవార్డు లభించిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురహరిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఐదు దశాబ్దాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ విశేష సేవలు చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కూతాటి అంజన్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు మోతె వెంకటేష్, వి. మదార్, శ్రీశాంత్, సాగర్ హాస్పిటల్ సిబ్బంది భార్గవి, కళ్యాణి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో గుండాల బస్ స్టేషన్ పరిశీలన



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు21(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని బస్ స్టేషన్ ప్రారంభించాలని సిపిఎం ఆధ్వర్యంలో బస్ స్టేషన్ పరిశీలించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మండల అభివృద్ధి అధికారికివినతిపత్రం అందజేశారు. ఆ తర్వాత వారు మాట్లాడుతూ 30 రోజుల్లో గుండాల బస్ స్టేషన్ ప్రారంభించాలనీ, ప్రయాణికులకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### గొంగిడి సునిత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు21(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం దివ్యాంగులు నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పాల్గొని వారికి మద్దతు తెలిపారు. అనంతరం దివ్యాంగులతో కలిసి అడిషనల్ కలెక్టర్లు భాస్కర్ రావు, వెంక రెడ్డిలకు వినతి పత్రం అందజేసి, దివ్యాంగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

### గుండాల మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు21(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి, బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి యాదవ్, గుండాల మండల బిజెపి, బీజేవైఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జన కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు21(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు చౌటుప్పల్ డివిజన్ పరిధిలోని వివిధ నిమజ్జన కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సంగెం చెరువు, తుమ్మలగూడెం చెరువు, రామన్నపేట మరియు వలిగొండ చెరువుల వద్ద నిమజ్జనానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడింగ్, విద్యుత్ సరఫరా, లైటింగ్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, క్రేన్ల ఏర్పాటు, రక్షణ చర్యలు మరియు పోలీసు బందోబస్తు వంటి అంశాలపై ఎస్పీ గారు సంబంధిత అధికారులతో వివరంగా చర్చించారు. విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, క్రేన్ నిర్వాహకులు మరియు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన కేంద్రాల వద్ద ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ప్రజలు, గణేశ్ ఉత్సవ కమిటీలు, వివిధ శాఖల అధికారులు మరియు పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. అలాగే నిమజ్జనానికి వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ, కేటాయించిన మార్గాల్లోనే రాకపోకలు సాగించాలని, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, వలిగొండ మరియు రామన్నపేట పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, సంబంధిత పోలీసు అధికారులు, విద్యుత్ మరియు మున్సిపల్ శాఖల అధికారులు, క్రేన్ నిర్వాహకులు తదితరులు పాల్గొని ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులు మరియు ఏర్పాట్లను ఎస్పీకి వివరించారు. గణేశ్ నిమజ్జనం -- భక్తుల భద్రతే పోలీసుల ప్రధాన ప్రాధాన్యత.

## హరీష్‌రావును విమర్శించే స్థాయి ఐలయ్యకు లేదు: కల్లూరి రామచంద్రారెడ్డి



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు21(మీడియా టుడే):** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భూ కబ్జాల బకాసురుడిగా పేరుగాంచిన ఐలయ్యకు, రాష్ట్రంలో అపర భగీరథుడిగా పేరుగాంచిన మాజీ మంత్రి హరీష్‌రావును విమర్శించే స్థాయి ఎంతమాత్రం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే ఐలయ్య చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గానికి హరీష్‌రావు ఏం చేశారో ప్రజలందరికీ తెలుసని, కేసీఆర్, హరీష్‌రావుల హయాంలోనే సస్యశ్యామలమైన ప్రాంతాలు రూపుదిద్దుకు న్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో విద్యుత్ కోతలు, నీటి ఎద్దడితో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఎల్‌నినో సాకులు చెబుతూ ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి ఆలేరులో భూకబ్జాలు, ఆక్రమణలకే ప్రాధాన్యం ఇస్తున్న ఐలయ్య, నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా పక్కనబెట్టారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫామ్‌హౌస్‌ల పేరుతో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించలేరని, ఆలేరు ప్రజలు కాంగ్రెస్ వైఫల్యాలను నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. హరీష్‌రావుపై చేసిన అసత్య వ్యాఖ్యలను ఐలయ్య వెంటనే ఉపసం హరించుకోవాలని, లేకపోతే ఆలేరు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## రామన్నపేటలో ప్రజావాణికి విశేష స్పందన

**- 23 లో 17 సమస్యలకు పరిష్కారం**

**పెండింగ్ లో ఉన్న 6 దరఖాస్తులను త్వరగా**

**పరిష్కరించాలని అధికారులకు ఆదేశం - ఎంపీడీవో ఏ.రాములు**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, సెప్టెంబర్ 21:రామన్నపేట,ప్రతినిధి** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి రామన్నపేట మండలంలో విశేష స్పందన లభిస్తోంది. గత నాలుగు ప్రజావాణి కార్యక్రమాలలో మొత్తం 23 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో ఏ. రాములు తెలిపారు. అందులో వివిధ శాఖలకు సంబంధించిన 17 దరఖాస్తుల సమస్యలను ఇప్పటికే పరిష్కరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇంకా 6 దరఖాస్తులు వివిధ శాఖల్లో పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో తెలిపారు. ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను తెలియజేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఓటరు దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి

**ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి**

**విచారణలు పూర్తి చేసి నోటీసులన్నీ అందజేయాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**



**ములుగు జిల్లా సెప్టెంబర్21(మీడియా టుడే)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖా స్తులను నిర్ణీత గడు వులో పరిష్కరి ంచాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు నమోదు, పేర్ల తొలగింపు, వివరాల సవరణకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నమోదు అధికారి లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులకు సంబంధించిన విచారణలను సకాలంలో పూర్తి చేయాలని, జారీ చేసిన నోటీసులన్నీ సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి, ఎన్నికల తహసీల్దార్ సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీశ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోదాడ జాబ్ మేళా లో 152 మంది కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల ఎంపిక

**కోదాడ, సెప్టెంబర్ 21 (మీడియా టుడే)–:** కోదాడ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 152 మంది విద్యార్థినులు ప్రముఖ కంపెనీలకు ఎంపికయినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు ప్రముఖ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలైన ఫోక్సకాన్ ఐ ఫోన్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ , ఎల్ ఎం ఎస్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ , బి ఎం పీ వాయిస్ బేస్డ్ కంపెనీ , ఎంఆర్ఎఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ , ఎం పవర్ , గో ఫ్లై , స్టాఫింగ్ టైటాన్స్ , బజాజ్ , ఎస్బిఐఎన్ , డాజిల్ స్పోర్ట్స్ , ఎంఐవిఐ, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వంటి ప్రముఖ కంపెనీలకు 152 మంది విద్యార్థినులు ఎంపిక కావడం అభినందనీయమని , ఎంపికైన విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అభినందించారు . ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, టీపీవో పుష్ప లత , వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, శివాజీ , లక్ష్మణ్ , అధ్యాపకులు జాబ్ మేళా లో ఎంపికైన విద్యార్థినులను అభినందించారు

## జంగాలపల్లి గణపతి మండపం వద్ద ఘనంగా మహా అన్నదానం

**400 మందికి అన్నప్రసాదం వడ్డింపు**

**కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్**

**భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయం డీఎస్పీ రవీందర్**



**ములుగు సెప్టెంబర్ 21( మీడియా టుడే)** న్యూస్ గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ములుగు మండలం జంగాలపల్లి క్రాస్‌రోడ్ గ్రామంలో గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాగపురి సాయి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సుమారు 400 మందికి అన్నప్రసాదం అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు డీఎస్పీ రవీందర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కూనూరు అశోక్ గౌడ్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ముసినిపల్లి కుమార్ గౌడ్, జంగాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్నే రతన్, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.



## ప్రజావాణి దరఖాస్తులనుపెండింగ్ లో ఉంచొద్దు

### కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 21 :** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు శ్రీనివాసరెడ్డి , అశ్విని తానాజీ వాకడే, డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, తదితర శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 145 అర్జీలు రాగా.. అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 37, కరీంనగర్ నగరపాలక కు32 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 119 మందికి సీఎంఆర్ఎఫ్ సాయం రూ.43.66 లక్షలు

### చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 21 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలానికి చెందిన 119 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.43.66 లక్షల ఆర్థిక సాయం మంజూరైనట్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి, నాయకులు పొన్నాల సంపత్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బిల్ల సంతోష్, అసోద శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, బుదారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, గుంటి మల్లేశం, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము, రమేశ్, పోతుగంటి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, రజాక్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆమరణ దీక్షకు కూర్చున్న అనంతారం యువకుడు.అక్కెం నాగరాజు

**అసంపూర్తిగా నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణం**


**పట్టించుకునే నాథుడే లేడు - ఓట్లు మాత్రం కావాలి నాయకులకు**




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 21 :** మండలంలోని అనంత ారం, ఇల్లంతకుంట ఇరు గ్రామాల మధ్యలో ఉన్న బిక్కవాగు పై బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా చేసి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేదానీ నిరసిస్తూ అనంతారం గ్రామానికి చెందిన యువకుడు బ్రిడ్జి పై ఆమరణ నిరాహార దీక్ష కు కూర్చున్నాడు. ఈ సందర్భంగా గ్రామ యువకులతో కలిసి బ్రిడ్జి పై ప్లె కార్డ్స్ పట్టుకొని దీక్ష లో అక్కెం నాగరాజు కూర్చున్నాడు. నాగరాజు దీక్షకు మద్దతుగా పలువురు బిజెపి నాయకులు ఆయనకు మద్దతు తెలిపారు. అనంతరం యువజన నాయకుడు అక్కేమ్ నాగరాజు మాట్లాడుతూ బిక్కావాగు బ్రిడ్జి పై అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.బ్రిడ్జి పనులు చేపట్టి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా మిగిలి ఉన్న పనులకు మోక్షం కలుగా లేదన్నారు. ప్రజలకు బ్రిడ్జి పై ప్రయాణం చాలా ఇబ్బందిగా ఉందని ఏ కొంచం నిర్లక్ష్యం చేసిన ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ నెలరోజుల లో పనులు చెపిస్తాని హామీ ఇచ్చి ఆ హామీని గాలికి వదిలేశాడు అని అన్నారు, మండలంలో ఉన్నాటు వంటి కాంగ్రెస్ పెద్ద పెద్ద నాయకులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని పనులు ప్రారంభం అయ్యేంత వరకు నా దీక్ష విరమించేది లేదని కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో అనంతారం గ్రామ యువకులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## కుమ్మర సంఘం జిల్లా యూత్ అధ్యక్షునిగా చేవెళ్ల గణేష్ ఏకగ్రీవం

**మర్కుక,సెప్టెంబర్ 21, మీడియట్ టుడే**



తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు నాయకత్వంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, వెంకటేశం రాష్ట్ర కార్యదర్శి నాగపురి నగేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గంగిశెట్టి వీరన్న నిమ్మలూరి శ్రీనివాస్ కార్యనిర్వాహక కార్యదర్శులు చందూరు బాబు ,అనాజిపేట సాయిలు మరియు 26 మండలాల కుమ్మరి సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎర్రవల్లి గ్రామానికి చెందిన చేవెళ్ల గణేష్ ను ప్రధాన కార్యదర్శిగా తరిగొప్పుల విష్ణును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చేవెళ్ల గణేష్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను నా మీద ఉంచినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం నేను ఎల్లవేళలా కష్టపడి పని చేస్తాను అన్నాడు ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు, డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## చేతులు జోడించి మొక్కుతున్నా రైతులను ఆగం చేయొద్దు ఆదుకోండి

### జూరాలలో పూలు జల్లి ఆర్భాటం చేశారు రైతుల



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి శ్రీ రమేష్ రెడ్డి సెప్టెంబర్ 21**

పాలమూరు రైతాంగానికి జూరాలలో నీటి లభ్యత ఉన్నా సాగుజాలలు అందించలేని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ జూరాల ముట్టడికి వెళుతున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారిని వారి వ్యవసాయ క్షేత్రంలో నిర్బంధంలోకి తీసుకొని వనపర్తి ఇంటికి పోలీస్ అధికారులు తరలించి గృహనిర్బంధం చేశారు. పోలీసుల అక్రమ అరెస్టులను నిరంజన్ రెడ్డి గారు తీవ్రంగా ఖండిస్తూ మమల్ని నిర్బంధించిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పత్రికా సమావేశంలో గౌరవ నిరంజన్ రెడ్డి గారు మాట్లాడారు.నిరంజన్ రెడ్డి గారి ప్రెస్ మీట్ ముఖ్యాంశాలు.నన్ను వ్యవసాయ క్షేత్రంలో నిర్బంధంలోకితీసుకొనివనపర్తి ఇంటికి తరలించారు.బి.ఆర్.ఎస్ నాయకుల హౌస్ అరెస్టునీటి లభ్యతపై ప్రభుత్వానికి అవగాహన లేదు.రైతుల కోసం పోరాడుతున్న మమ్మల్ని అరెస్టు చేయడం శోచనీయం. జ.జుతో మాట్లాడం జరిగింది 8.4టి.ఏం.సిల నీటి లభ్యత ఉంది.శ్రీశైలం ప్రాజెక్టులో నుండి తాగు నీటి కోసం కేవలం 9టి.ఏం. సిలు అవసరం.జూరాల నుండి తాగు నీటి కోసం అలంపూర్,గద్వాల 1.5టి.ఏం.సి నీళ్లు అవసరం. జూరలలో 9టి.ఏం.సిల నీళ్లు ఉన్నాయి తాగు నీటికి 2టి.ఏం.సి లు పోను మిగతా 7టి.ఏం.సి ల నీళ్లు రైతులకు ఇవ్వాలని డిమాండ్.కృష్ణా రావు,శ్రీహరి నియోజకవర్గాలలో వరి ఎక్కువ వేశారు.రైతులకు అవగాహన కల్పించకుండా ఆటలాడుతున్నపభుత్వం.కాలం తెచ్చిన కరువు కాదు ....రేవంత్ తెచ్చిన కరువు.కలెక్టర్, అధికారులు పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు.ముఖ్యమంత్రి చేతకాని తనంతో రైతులు ఆగం.నేను చెప్పేది వాస్తవం అవాస్తవం అయితే అరెస్టు చేసుకోండి.నికరంగా ఉన్న 6టి.ఏం. ఎల నీళ్లు ఆరుతడి పంటలకు ఇవ్వండి.తాగు నీటి పేరు చెప్పి రైతులను ముంచుతారా.సాగుకు జలాలు అందించే అవకాశం ఉంది. చేతులు ఎత్తి మొక్కుతున్నా రైతులను ఆదుకోండి.ఆలమట్టిలో 150టి.ఏం.సిలనీళ్లుఅందుబాటులోఉన్నాయి. ఆలమట్టి నుండి సాగు నీళ్లు తెచ్చుకొనే అవకాశం ఉన్నా ప్రభుత్వం అలసత్వం చేస్తున్నారు.సర్కార్ లెక్క ప్రకారం జూరాల వరద నీళ్లు 244టి.ఏం.సిల వచ్చాయి.మన తొలి ప్రాజెక్టు జూరాల నుండి కేవలం 18టి.ఏం.సి లు వాడుకున్నాము.రైతులను హరిగోస పెడితే మిమ్మల్ని సమాధి కట్టడం ఖాయం.కరెంటు కోతలతో మోటర్లు రిపేర్ అవుతున్నాయి.పూలు జల్లి ఆర్భాటం చేశారు ....రైతుల చెవులలో పూలు పెట్టారు.ఒకనాడు నీళ్లు లేక,కరెంటు లేక ,సాగు జలాలు లేక రైతులు ఆగం అయితే తెలంగాణ పుట్టింది. పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ అరెస్టులు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. సిగ్గు,శరం ఉంటే రైతులకు సాగు నీళ్లు ఇవ్వండి. ఒక్క ఎకరం ఎండిన మీ బతుకులు ఎండుతాయి. పాలమూరు ప్రజాప్రతినిధులు సిగ్గుపడాలి.శ్రీశైలం జలాలు 670కిలో మీటర్ల దూరం ఉన్న కుప్పంకు తరలుతున్నాయి.ఆంధ్రా ప్రయోజనాల కోసం రేవంత్ తాపత్రయం.చంద్రబాబు ఏజెంట్ ఆదిత్య నాథ్ దాసు మనకు సలహాదారుగా పెట్టుకోవడం ధారణం. తెలంగాణ జల హక్కుల మీద జరుగుతున్న దాడి. లక్షలాదిగా రైతులతో కదులుతాం మా హక్కులు కాపాడుకుంటాం.

## గణేష్ నిమజ్జనానికి రహదారి ముస్తాబు

**- పూలే నగర్‌లో మొరం కుప్పలు, మట్టి, చెత్తాచెదారం తొలగింపు**

**భైంసా సెప్టెంబర్ 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** మంగళవారం నిర్వహించనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని పూలే నగర్‌లోని బస్ డిపోకు వెళ్లే ప్రధాన రహదారి మార్గాన్ని శుభ్రం చేసే పనులు చేపట్టారు. రహదారి పక్కన పేరుకుపోయిన మొరం కుప్పలు, మట్టి, చెత్తాచెదారం తదితర వ్యర్థాలను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. దీంతో నిమజ్జన ఊరేగింపునకు రహదారి మరింత సౌకర్యవంతంగా మారింది.గణేష్ నిమజ్జనం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులు ఊరేగింపుగా తరలివెళ్లే అవకాశం ఉండటంతో రహదారిపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు కౌన్సిలర్ శ్రీనివాస్ రాధిక తెలిపారు. రహదారిపై పేరుకుపోయిన మట్టి, మొరం, చెత్త కారణంగా వాహనదారులు, భక్తులకు ఇబ్బందులు కలగకుండా వాటిని తొలగించి మార్గాన్ని శుభ్రం చేసినట్లుచెప్పారు.నిమజ్జన కార్యక్రమంప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా అవసరమైన ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపడు తున్నామని తెలిపారు. భక్తులు నిమజ్జన ఊరేగింపులో భాగంగా



రహదారులను ఉపయోగిం చనున్న నేపథ్యంలో మార్గమధ్యంలో అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం జరిగే గణేష్ నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులు, గణేష్ మండపాల నిర్వాహ కులు సహకరించాలని కౌన్సిలర్ శ్రీనివాస్ రాధిక కోరారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉం చడంతో పాటు నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుత వాతా వరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రహదారి శుభ్రపరిచే పనులతో పూలే నగర్ నుంచి బస్ డిపో వైపు వెళ్లే మార్గం నిమజ్జన ఊరేగింపులకు అనుకూలంగా మారింది.

## సదాశివపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 21 :** కరీంనగర్ నగర పాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లికి చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలకులకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం సాధ్యం కాలేదని, అది కాంగ్రెస్ ప్రభుత్వానికే సుసాధ్యమైందన్నారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను అదనంగా చేర్చడం గాని, తప్పులను సవరించడం కూడా గత పాలకులకు చేతకాలేదని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా స్మార్ట్ రేషన్ కార్డులు కూడా అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆకుల శ్రీనందిని, ఎంపీడీవో వీవీ వరలక్ష్మి, తహసీల్దార్ విజయ్ కుమార్, మానకొండూర్ ప్యాక్స్ చైర్మన్ నాగిశెట్టి రాజయ్య, సీఐ శ్రీలత, 7వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి మల్లేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్ , పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాసరెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, పెంచాల కిషన్‌రావు, మ్రం ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్‌రెడ్డి, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, రేవెల్లి రాజలింగం, బుర్ర శ్రీధర్ గౌడ్, రామడుగు హరీష్, గొల్లెన కొమురయ్య, తాళ్లపల్లి నరేష్, కోంద్ర నరేష్, ఇర్ఫాన్, దూలం దేవేంద్ర, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి ప్రభుత్వ భూమిలో కొనసాగుతున్న సమగ్ర సర్వే

**సర్వే నంబర్ 325లో 388.5 ఎకరాల భూమికి సర్వే - పాస్ బుక్ లతో బారులు తీరిన రైతులు**

**భూమే లేనప్పుడు ఏం చూపించాలి పాండురంగ చెరువులో కలిసిన భూములపై రైతుల ఆవేదన**

**ఎర్రవల్లి సర్వేను పరిశీలించిన రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ శమీనా బేగం - పారదర్శకంగా సర్వే చేయాలని ఆదేశం**

**మర్కూక్ సెప్టెంబర్ 21మీడియా టూ డే** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో సర్వే నంబర్ 325లో గల 388.05 గుంటల ప్రభుత్వ భూమిపై చేపట్టిన సమగ్ర భూ సర్వే సోమవారం కూడా కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎర్రవల్లి గ్రామంలో సర్వే నంబర్ 325లో సాగు చేస్తున్న 100 మంది రైతులకు తొలి విడత నోటీసులు జారీ చేసి సోమవారం తమ భూముల హద్దులు చూపించాలని ఆదేశించడంతో రైతులు ఉదయం నుంచే తమ పట్టాదార్ పాస్ బుక్ లు నోటీసులు, ఇతర రెవెన్యూ రికార్డులతో తమ భూముల వద్దకు చేరుకున్నారు. ఏడీ సుదర్శన్ రాథోడ్, డీఐ సేవ్య నాయక్ ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడిన సర్వే అధికారులు రైతులు చూపిస్తున్న హద్దుల ప్రకారం, రెవెన్యూ రికార్డుల ప్రకారం కొలతలు చేపట్టి వివరాలను నమోదు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న సర్వేను రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ శమీనా బేగం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సర్వే పనులు జరుగుతున్న తీరును, భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా కచ్చితమైన కొలతలతో, పారదర్శకంగా నిర్వహించాలని ఆమె అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అందరికీ న్యాయం జరిగేలా సర్వే చేయాలని ఆమె ఆదేశించారు. సోమవారం నాటికి సుమారు 70 ఎకరాల వరకు సర్వే పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. అలాగే సోమవారం రోజున మరో 50 మంది రైతులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.గత మూడు రోజులుగా ఈ భూమికి హద్దులు ఏర్పాటు చేస్తున్న అధికారులు ప్రస్తుతం ఎవరి భూమి ఎంత ఉంది, ఎంత ఆక్రమణలో ఉంది, ఎంత ఖాళీగా ఉంది అనే అంశాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్నారు. అయితే ఈ సర్వేలో రైతుల ఆవేదన కూడా బయటపడింది. ఇదే సర్వే నంబర్ పరిధిలో గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పాండురంగ చెరువును నిర్మించారని, ఆ చెరువు నిర్మాణంలో రైతులు ఏళ్లుగా సాగు చేసుకుంటున్న దాదాపు 80 ఎకరాల సాగు భూమీ పూర్తిగా కోల్పోయామని రైతులు వాపోతున్నారు. తద్వారా పండించుకునే భూమే లేకుండా పోయిందని, ఇప్పుడు అదే భూములకు తమకు నోటీసులు రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు. మా భూమి అంతా పాండురంగ చెరువులో పోయింది, ఇప్పుడు మాకు నోటీసులు వచ్చాయి, భూమే లేనప్పుడు మేము



అధికారులకు ఏ భూమి చూపించాలంటూ కొంత మంది రైతులు అధికారులను సర్వేయర్లను ప్రశ్నిస్తున్నారు. శనివారం నోటీసులు అందుకుని సోమవారం పొలాల వద్దకు వచ్చిన రైతులు తమ భూములు చెరువు నీటిలో కలిసిపోయాయని, చూపించడానికి తమ వద్ద భూమే లేదని కన్నీటితో సమాధానమిచ్చారు. పాండురంగ చెరువు నిర్మాణంతో నష్టపోయిన తమకు న్యాయం చేయాలని,తమ భూములకు సరైన పరిహారం కల్పించాలని లేదా ప్రత్యామ్నాయ భూమిని చూపించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సర్వే పూర్తయిన తర్వాత పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి తదుపరి న్యాయం సమకూర్చుతామని అధికారులు తెలిపారు.

## 53వ సారి రక్తదానం చేసి ఔదార్యం చాటుకున్న ఓంప్రకాష్



**నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి ఓ నెగటివ్ రక్తం అవసరమని తెలుసుకున్న ప్రముఖ సామాజిక సేవకుడు ఓంప్రకాష్ స్పందించి రక్తదానం ఇవ్వడం జరిగింది తను ఇప్పటివరకు 53వ సారి రక్తదానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. నాగల్‌గిద్ద మండలం ఉట్ పల్లి గ్రామానికి చెందిన ఓంప్రకాష్ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడాన్ని తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అనే సిద్ధాంతంతో రక్తదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రక్తదానం చేయడంతో పాటు రక్తదాన శిబిరాల ఏర్పాటుకు కూడా ఓంప్రకాష్ చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు ప్రశంసించారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి తన వంతు సహాయం అందిస్తూ సమాజ సేవలో ముందుండటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక సేవ, రక్తదాన రంగంలో ఓంప్రకాష్ చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు డాక్టరేట్ గౌరవం కూడా లభించింది. అలాగే ఆయన తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందారు. ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకుడిగా సేవలు అందిస్తూ రక్తదానంపై అవగాహన కల్పిస్తున్నారు. మరింత మంది రక్తదానం చేసేందుకు ప్రోత్సహిస్తూ చేస్తున్న ఆయన సేవలను పలువురు అభినందించారు.

## కోదాడ జాబ్ మేళా లో 152 మంది కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల ఎంపిక




**కోదాడ, సెప్టెంబర్ 21 (మీడియా టుడే)–:**
కోదాడ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 152 మంది విద్యార్థినులు ప్రముఖ కంపెనీలకు ఎంపికయినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు
ప్రముఖ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలైన ఫోక్సకాన్ ఐ ఫోన్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ , ఎల్ ఎం ఎస్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ , బి ఎం పీ వాయిస్ బేస్డ్ కంపెనీ , ఎంఆర్ఎఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ , ఎం పవర్ , గో ఫ్లై , స్టాఫింగ్ టైటాన్స్ , బజాజ్ , ఎస్బిఐఎన్ , డాజిల్ స్పోర్ట్స్ , ఎంఐవిఐ, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వంటి ప్రముఖ కంపెనీలకు 152 మంది విద్యార్థినులు ఎంపిక కావడం అభినందనీయమని , ఎంపికైన విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అభినందించారు . ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, టీపీవో పుష్ప లత , వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, శివాజీ , లక్ష్మణ్ , అధ్యాపకులు జాబ్ మేళా లో ఎంపికైన విద్యార్థినులను అభినందించారు

## జూరాల ఎడమ కాలువ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 21**
రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు పోలీసుల సహకారంలి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సంయమనం పాటించాలని సూచన అమరచింత, జూరాల కెనాల్ ఆయకట్టు పరిధిలోని రైతులు సాగునీటి సమస్యలను ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్. సూచించారు. సోమవారం జూరాల డ్యాం వద్ద ఎడమ కాలువ ప్రాంతాన్ని ఎస్పీ స్వయంగా పరిశీలించి, క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకున్నారు. రైతుల సమస్యలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రైతులు తమ సమస్యలను శాంతియుతంగా తెలియజేసే సమయంలో సంయమనం పాటించాలని, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు సహకరించాలని తెలిపారు

## మన్సూర్ పల్లి బొందెగట్టులో చిరుతల సంచారం

### - జిల్లా ఫారెస్ట్‌అధికారులతో సర్పంచ్ భేటీ

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 20 (మీడియా టుడే)**



మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని మన్సూర్ పల్లి బొందెగట్టు ప్రాంతంలో చిరుత పులుల సంచారంపై మహబూబ్ నగర్ జిల్లా ఫారెస్ట్ హెడ్ ఆఫీసులో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎఫ్ (కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్), డీఎఫ్ఓ (డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్), ఎఫ్ఆర్ఓ (రేంజ్ ఆఫీసర్), బీట్ ఆఫీసర్ పాల్గొన్నారు. వారి సమక్షంలో గ్రామ సర్పంచ్ కొమిరె నాగేంద్రమ్మ, సూర్యప్రకాష్ పాల్గొని మన్సూర్ పల్లి బొందెగట్టు ప్రాంతంలో చిరుత పులుల వల్ల రైతులకు జరుగుతున్న నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన డీఎఫ్ఓ, ఇప్పటివరకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని సర్పంచ్ కోరారు. దీనిపై సీఎఫ్ స్పందిస్తూ, సిబ్బందిని స్థానికంగా పంపి విచారణ జరిపించి త్వరలోనే బోను ఏర్పాటు చేస్తామని, చిరుతల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## పాండురంగ రిజర్వాయర్లో భూమిని కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

### స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు



**మర్కుక్, సెప్టెంబర్ 21, మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో 325 సర్వేనెంబర్ లో గల భూమికి నోటీసు ఇచ్చిన రైతులకు భూ సర్వే కొనసాగుతోంది. ఇందులో భాగంగా పాండురంగ రిజర్వాయర్లో భూమిని కోల్పోయిన రైతులకు సైతం నోటీసు ఇవ్వడం జరిగింది. రైతులు తమకు ఇచ్చిన నోటీసుతోపాటు తమ దగ్గర ఉన్న పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రిజర్వాయర్ దగ్గరకు వెళ్లడం జరిగింది. అక్కడికి వచ్చిన సర్వే అధికారులు ఎక్కడ సర్వే చేయాలి అని అడగ్గా రైతులు మా భూమి ఈ రిజర్వాయర్ లో పోయింది అని చెప్పడం జరిగింది. అది విన్న అధికారులు చెరువు లోపల ఎలా కొలవగలం అని ప్రశ్నించారు. దానికి రైతులు మాకు ఉండబడిన భూమి చెరువులో పోయింది. కాబట్టి ఎలాగైనా న్యాయం చేయాలని కోరగా అక్కడికి వచ్చిన అధికారులు ఎమ్మార్వోకు రిజర్వాయర్లు భూమిపోయిన రైతుల యొక్క వివరాలు దానికి సంబంధించిన ఆధారాలను ఎమ్మార్వో కి ఇవ్వాలని సూచించడం జరిగింది. అప్పుడు అక్కడ ఉన్న రైతులందరూ కలిసి ఒక దరఖాస్తు రాసి దానిలో రైతులందరూ సంతకాలు పెట్టి తమ దగ్గర ఉన్న ఆధారాలను జత చేసి ఎమ్మార్వో కి ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం మాకు భూమిని ఇస్తానని చెప్పి ఇవ్వలేదు కావున ప్రస్తుతశీ ఉన్న ప్రభుత్వమైన మా వద్ద ఉన్న పాస్ బుక్ ల ఆధారంగా మాకు భూమిని ఇచ్చి పట్టా చేయాలని కోరారు. దీనికి ఎమ్మార్వో స్పందిస్తూ మాకు సాధ్యమైనంత వరకు రైతులకు మేలు చేయడానికి మా వంతు ప్రయత్నం చేస్తామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. అందుకు గ్రామ రైతులు ఎమ్మార్వో కి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజల గోడు విన్న ఎస్పీ

### - బాధితులకు సకాలంలో న్యాయం అందించాలి
### - అధికారులకు ఎస్పీ డా. జానకి షర్మిల ఆదేశం

**నిర్మల్ సెప్టెంబర్ 21మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అందే ప్రతి ఫిర్యాదుపై అధికారులు తక్షణమే స్పందించి, చట్టపరమైన చర్యల ద్వారా బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు. నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ.. బాధితుల ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ఫిర్యాదుపై తక్షణ చర్యలుప్రజా వాణిలో అందిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో ఎస్పీ మాట్లాడారు. ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతగా పరిగణించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యానికి తావులేకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ పేర్కొన్నారు.



ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు శాఖ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమం ఒక ముఖ్యమైన వేదికగా ఉపయో గపడుతుందని తెలిపారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంపొందిం చడమే లక్ష్యంప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, పారదర్శకంగా, బాధ్యతా యుతంగా సేవలందించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు పోలీసు అధికారులు నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు.

# డీఏలు, పీఆర్సీ ప్రకటించాలి

### ఆలస్యం చేస్తే మరో ఉద్యమానికి సిద్ధం: తపస్




**త్రిపురారం: సెప్టెంబర్ 21**
**మీడియా టుడే ( నల్గొండ జిల్లా బ్యూరో )**
తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని తక్షణమే ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత జాప్యం చేస్తే ఉద్యోగ, ఉపాధ్యా యులతో కలిసి మరో ఉద్యమానికి సిద్ధమవు తామని తపస్ నాయకులు హెచ్చరించారు .త్రిపురారం మండలంలోని పలు పాఠశాలల్లో తపస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ సిద్ధాంతాలను విశ్వసిస్తూ, విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తపస్ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులైన పలువురు ఉపాధ్యాయులు సంఘంలో సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఆరు డీఏలను విడుదల చేయడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్, కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిష్కరిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల అధ్యక్షుడు ముదిరెడ్డి రామిరెడ్డి, సంఘ బాధ్యులు పాతులోతు దశరథ్, గోవర్ధన్ రెడ్డి, నవీన్, యామిని, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలి

### డీజేలకు అనుమతి లేదు- ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం చేయాలి

### గణనాథుని వద్ద పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ నరసింహా

**సూర్యాపేట, సెప్టెంబర్ 21 (మీడియా టుడే)**
చివ్వెంల మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కొలువుతీరిన గణనాథుని వద్ద సోమవారం ఉదయం సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ పూజలు నిర్వహించారు. స్వామివారికి గజమాల సమర్పించి ప్రత్యేక పూజలు చేసి గణపయ్య ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా కమిటీ సభ్యులు ఎస్పీని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ సంతోషంగా, భక్తిశ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రులను జరుపు కోవాలని ఆకాంక్షించారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జన కార్యక్ర మాన్ని ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటన లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.

**డీజేలకు పూర్తిగా అనుమతి లేదు :**
వినాయక నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు అనుమ తులు లేవని ఎస్పీ స్పష్టం చేశారు. భక్తి పాటలతోనే ఊరేగింపులు నిర్వహించాలని సూచించారు. అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటంతో పాటు శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉందన్నారు. పరిమితికి మించిన శబ్దాలకు ఎక్కువసేపు గురికావడం వల్ల వినికిడి లోపం, తలనొప్పి, నిద్రలేమి, ఒత్తిడి, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు, గర్భిణీలు అధిక శబ్దాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అధిక శబ్దాలపై నిషేధ నిబంధనలు అమల్లో ఉన్నందున శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు డీజే సౌండ్ సిస్టమ్‌లను స్వాధీనం చేసుకునే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు.



**జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జనం చేయాలి :**
గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో నిర్వహించాలని ఎస్పీ కోరారు. నిమజ్జనానికి వెళ్లే సమయంలో రహదారులపై ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమీపంలోని కుంటలు, చెరువుల్లో నిమజ్జనం చేసే సమయంలో పోలీసుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సంతోషాన్ని పంచుకోవడం తప్పు కాదు. కానీ మన సంతోషం మరొకరికి బాధ కలిగించకూడదు. పరిమిత శబ్దంతో ఉత్సవాలను నిర్వహిస్తూ ప్రశాంతమైన వాతావరణాన్ని కాపాడుకుందాం అని ఎస్పీ నరసింహ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల ఎస్సై మహేశ్వర్, విగ్రహ దాత శిగ రామన్న మంగమ్మ, శిగ భవాని సురేష్, ఉమేష్ చంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్న మధుకర్ రెడ్డి, సాహితీ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ రాహుల్ నాయక్, చత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డులకు సామగ్రి కరువు

**మూడు నెలలైనా అందని వైనం.**

**- టెండర్ నిబంధనలు అమలవుతున్నాయా? 190 మంది గార్డుల భద్రతపై ప్రశ్నలు.**




**మణుగూరు ,సెప్టెంబర్21(మీడియా టుడే):**
సింగరేణి మణుగూరు ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు టెండర్ నిబంధనల ప్రకారం అందించాల్సిన సామగ్రి పూర్తిస్థాయిలో అందలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నూతన సెక్యూరిటీ టెండర్ ప్రారంభమై సుమారు మూడు నెలలు గడిచినా 190 మంది గార్డులకు యూనిఫామ్, బూట్లు, లాఠీలు, టార్చ్‌లైట్లు, వాటర్ బాటిళ్లు, రైన్‌కోట్లు, విజిల్స్ తదితర సామగ్రి అందలేదని పలువురు గార్డులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రైన్‌కోట్లు లేకుండా, రాత్రి వేళల్లో టార్చ్‌లైట్లు లేకుండా విధులు నిర్వహించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టెండర్‌లో గార్డులకు అందించాల్సిన సామగ్రి వాస్తవంగా అందించారా? అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారా? నిబంధనలు అమలు కాకపోతే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకున్నారా? అనే అంశాలపై సింగరేణి యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ఈ సమస్యపై సామాజిక సేవకుడు కర్నే బాబురావు మణుగూరు ఏరియా జీఎంకు వినతిపత్రం సమర్పించి, 190 మంది గార్డులకు టెండర్ నిబంధనల ప్రకారం అవసరమైన సామగ్రిని వెంటనే అందించాలని కోరారు. టెండర్ నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా అధికారులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామ స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

**గాగిరెడ్డిపల్లి గ్రామంలో జిపి కార్మికులకు ఘన సన్మానం**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే, సెప్టెంబర్ 21**
మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సర్పంచ్ సన్నిల్ల కవిత అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేష్ మాట్లాడుతూ మాట్లాడుతు పరిశు భ్రమైన గ్రామమే మన లక్ష్యం అనే సందేశంతో గ్రామంలో నిరంతరం పారిశు ధ్య పనులు చేపడుతూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నవారే పారిశుధ్య కార్మికుల పాత్ర చాల గొప్పదాని అన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉంచడంలో పారిశు ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు.పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సన్నిల్ల కవిత,వెంకటేష్ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు మంద శ్రీనివాస్,బొమ్మగాని వెంకటేశం గౌడ్,అన్నవేణి శ్రీనివాస్,మానస, మంజులా,రమ,పంచాయతీ కార్యదర్శి సంపత్ గ్రామస్తులు సంపత్ రెడ్డి,రాజయ్య, కొమురయ్య,గట్టు సంపత్ పారిశుధ్య కార్మికులు రాజేశం,సంబయ్య,సమ్మయ్య,రామవ్వ,మూతవ్వ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్, ప్రగతినగర్‌లో ఘనంగా గణేశ్ ఉత్సవాలు

**ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ**

**అక్షయ క్యాస్టల్ అపార్ట్‌మెంట్‌లో రూ.12,500 పలికిన**





**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 21**
బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్, ప్రగతినగర్‌లలో గణేశ్ ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఆయా కాలనీలు, బస్తీలలోని మండపాల వద్ద నిర్వాహకులు, భక్తులు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా మహిళలు, పిల్లలు, పెద్దలకు ప్రత్యేకంగా ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.బండారి లేఅవుట్ రోడ్ నంబర్ 4ఏ లోని అక్షయ క్యాస్టల్ అపార్ట్‌మెంట్‌లో మొదటిసారిగా వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలంపాటలో హన్మంతరావు రూ.12,500 పలికి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఉత్సవాల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ



**తొర్రూర్,సెప్టెంబర్ 21 (మీడియా టుడే)**
మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజను నిర్వహించడం జరిగింది. ఈ పూజా విధానాన్ని అర్చకులు వినయ్ శర్మ భక్తులను ఒక వరుస క్రమంలో కూర్చోబెట్టి పసుపు గౌరమ్మను తయారు చేసి భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలతో పూజా విధానాన్ని నిర్వహించారు.అమ్మవారి పూజలలో కుంకుమార్చన చేయడం వల్ల కోరికలు నెరవేరు తాయని, సకల ఐశ్వర్యాలు కలుగుతాయని, కుంకుమార్చన చేసేటప్పుడు దేవతా నామాలను జపించడం వల్ల మనసు ఏకాగ్రత పొందుతుంది. ఇది మానసిక ప్రశాంతతను, సానుకూల ఆలోచనలను పెంపొందిస్తుందని,కుంకుమార్చన కేవలం ఒక పూజా విధానం మాత్రమే కాదు, ఇది దివ్య శక్తిని పొందడానికి, మన జీవితంలో సానుకూల మార్పులను తీసుకురావడానికి ఒక శక్తివంతమైన సాధనం అని అర్చకులు వినయ్ శర్మ తెలిపారు.కుంకుమకున్న గ్రహణ శక్తి వలన, అది దేవతా విగ్రహాల నుంచి వెలువడే ఆ దివ్య శక్తిని గ్రహించి తనలో నిలుపుకుంటుందని,పూజలో అర్చించిన కుంకుమను మనం బొట్టుగా ధరించినప్పుడు, అందులో నిక్షిప్తమైన భగవత్ శక్తి మనకు లభిస్తుందని,ఇది మన శరీరంలోని ఆజ్ఞా చక్రం (నుదుటి మధ్య భాగం)పై ప్రభావం చూపి, సానుకూల శక్తిని, ప్రశాంతతను అందిస్తుందని,ఈ శక్తి మన మనస్సుపై, శరీరంపై సానుకూల ప్రభావాన్ని చూపి, ఆటంకాలను తొలగించి, శుభాలను చేకూరుస్తుందని నమ్మకం. కుంకుమ అనేది సౌభాగ్యానికి, పవిత్రతకు, శుభానికి సంకేతం. ముఖ్యంగా హిందూ సంప్రదాయంలో స్త్రీలు కుంకుమను నుదుట ధరించడం శ్రేయస్కరంగా భావిస్తారు అని చాలా చక్కగా వివరించారు. ఈ కుంకుమ పూజ కార్యక్రమంలో సరస్వతి,స్వప్న,మానస జమున,సుగుణమ్మ,పద్మ,పూలమ్మ,లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొని పూజ నిర్వహించారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఉచిత మెగా వైద్య శిబిరాలకు అనూహ్యస్పందన - 500మందికి పైగా రోగులకు ఉచిత పరీక్షలు**

**చిగురుమామిడి మండల రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 21**
గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, శిబిరాల్లో ఏమైనా సమస్యలు ఉంటే ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి నయం చేసుకునే అవకాశం ఉంటుందని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కందితిరుపతి రెడ్డి,గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకట రమణారెడ్డి తెలిపారు. మండలంలోనిసుందరగిరిగ్రామపంచాయతీ వరణలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాలకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది.మేడికోవర్ హాస్పిటల్,డాక్టర్ శరత్ ఐ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరాల్లో దాదాపు 5వందల మంది ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. వరంగల్ మేడికోవర్ హాస్పిటల్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ షఫీ నేతృత్వంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు.ఈ క్యాంపులో దాదాపు 250మంది పేషెంట్లకు ఈసీజీ,థైరాయిడ్, షుగర్,బీపీ పరీక్షలను ఉచితంగా చేశారు.ఈ సందర్భంగా రోగులకు అవసరమైన ఉచిత సలహాలు,సూచనలు అందించారు.వరంగల్ డాక్టర్ శరత్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య దాదాపు 250మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. పరీక్షల అనంతరం కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారిని, ముఖ్యంగా కంటిపై పొర,శుక్లాలు ఉన్న రోగులను గుర్తించారు. వీరందరికీ త్వరలోనే ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిన మేడికోవర్,శరత్ ఐ హాస్పిటల్ యాజమాన్యాలకు, వైద్యులకు సర్పంచ్,( గామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్



మెడబోయిన రాజు,సింగిల్ విండో డైరెక్టర్ శ్రీ రామోజు రాజ్ కుమార్, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్,శ్రీమూర్తి శ్రీనివాస్,గిరబోయిన రవీందర్, ఎనగందుల రాజేశ్వరి,పెసరు ప్రమీల,ఆసుపత్రి సిబ్బంది అనూష, కోఆర్డినేటర్ ముసిపట్ల సాగర్, కౌన్సిలర్ సందీప్, సదానందం,క్యాంపు కోఆర్డినేటర్ రవి,ప్రేమల, స్రవంతి తదితర వైద్య సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**విద్యుత్ వైర్లు, చెరువులు, వాహనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి**

**హుస్నాబాద్ సీఐ శ్రీధర్**



**పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సెప్టెంబర్ 21**
హుస్నాబాద్ పట్టణంతో పాటు మండల పరిధిలో వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావర ణంలో,ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించుకోవాలని హుస్నాబాద్ సీఐ శ్రీధర్ మండప నిర్వాహకులకు సూచించారు. సోమవారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిమజ్జన సమయంలోప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. తొమ్మిది రోజుల పాటు ఎంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారో, అదే విధంగా నిమజ్జన కార్యక్రమాన్ని కూడా భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జనానికి తరలించే సమయంలో భారీ విగ్రహాల వద్ద విద్యుత్ వైర్లు ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విగ్రహాలను తరలించే వాహనాలపై ఉన్న వ్యక్తులు విద్యుత్ తీగలను తాకకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిమజ్జన ప్రదేశాల్లో మున్సిపాలిటీ, గ్రామపం చాయతీ సిబ్బంది సహకారంతోనే కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు. చెరువులు, కుంటల వద్ద నిమజ్జనం సమయంలో చిన్నపిల్లలు, వృద్ధులు నీటి వద్దకు వెళ్లకుండా కమిటీ సభ్యులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఈత రానివారునీటిలోకి దిగకుండా జాగ్రత్తలు తీసుకో వాలని, లోతైన ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన వాహనాల చుట్టూ చిన్నపిల్లలు, వృద్ధులు ఉండకుండా చూసుకోవాలని, వాహనాలను నడిపే సమయంలో డ్రైవర్లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. వాహనాలపై పరిమితికి మించి వ్యక్తులను ఎక్కించుకోవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అధిక శబ్దంతో డీజేలు వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఊరేగింపులో ఇతరులతో గొడవలు, వివాదాలకు తావులేకుండా కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నిమజ్జన మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలు పాటించాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మండప నిర్వాహకులు, యువత, భక్తులు పరస్పరం సహకరిం చుకుంటూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సీఐ శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి పోలీస్ సిబ్బంది మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## సర్కారు 'యూటర్న్' ఫలించిన పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటం

**స్కిల్ వర్సిటీలో పాలిటెక్నిక్‌ల విలీన ప్రతిపాదనకు బ్రేక్**

**ఎరవెల్లి జగన్ నేతృత్వంలో 35 రోజుల ఉద్యమానికి ఫలితం**



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21**
**(మీడియా టుడే ప్రతినిధి):**
రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలన్న ప్రతిపాదనపై ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ నాయకులు తెలిపారు. గత 35 రోజులుగా విద్యార్థులు, అధ్యాపకులు చేపట్టిన ఆందోళనలు, నిరసనలు, సహాయ నిరాకరణ నేపథ్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను యథాతథంగా సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించే నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

**ఎరవెల్లి జగన్ నాయకత్వంలో ఉద్యమం**

పాలిటెక్నిక్ కళాశాలల విలీన ప్రతిపాదనకు వ్యతిరేకంగా తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ నేతృత్వంలో విద్యార్థులు గత 35 రోజులుగా ఆందోళనలు నిర్వహించారు. నిరసనలు, ధర్నాలు, సమావేశాలు, వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా ఆందోళనలకు మద్దతుగా సహాయ నిరాకరణ చేపట్టడంతో ఉద్యమం మరింత ఉధృతమైంది.

**సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కళాశాలలు**

ప్రభుత్వ తాజా నిర్ణయంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగనున్నాయని జేఏసీ నాయకులు తెలిపారు. సాంకేతిక విద్యాశాఖ, రాష్ట్ర సాంకేతిక విద్యామండలి వ్యవస్థలపై నెలకొన్న అనిశ్చితికి తెరపడిందని పేర్కొన్నారు. స్కిల్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియకు కూడా బ్రేక్ పడినట్లు తెలిపారు.

**పాత విధానంలోనే పరీక్షలు, సిలబస్**

డిప్లొమా కోర్సుల నిర్వహణలో ఎలాంటి మార్పులు ఉండబోవని జేఏసీ నాయకులు తెలిపారు. ఏఐసీటీఈ నిబంధనలు, అకడమిక్ సిలబస్, పరీక్షల విధానం పాత పద్ధతిలోనే కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. దీంతో విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనకు తెరపడినట్లు తెలిపారు.

**విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా**

35 రోజులుగా సాగిన ఉద్యమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఐక్యంగా పోరాడటం వల్లే ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించిందని జేఏసీ నాయకులు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఎరవెల్లి జగన్‌కు విద్యార్థులు, అధ్యాపక సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ఆరుట్లలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**మంచాల, సెప్టెంబర్ 21(మీడియా టుడే)**
పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజు, కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో 32 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి



నేతృత్వంలోని ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో నియోజ కవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు కొనసాగు తున్నాయని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్‌ను అవసరమైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలం డిపో నుంచి ఆంధ్రప్రదేశ్‌కు పెరిగిన బస్సు సర్వీసులు

**- అదనపు సర్వీసులు..అన్ని సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం**

**డిపో మేనేజర్ పి. జంగయ్య.**



**భద్రాచలం ,సెప్టెంబర్21(మీడియా టుడే):** ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాచలం ఆర్టీసీ డిపో నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు బస్సు సర్వీసులను పెంచినట్లు డిపో మేనేజర్ పి. జంగయ్య తెలిపారు. విజయవాడకు సూపర్ లగ్జరీ, గుంటూరుకు డీలక్స్, అమలాపురానికి డీలక్స్, ఎక్స్‌ప్రెస్, భీమవరం, ఏలూరుకు డీలక్స్ సర్వీసులు నడుస్తాయని తెలిపారు. అమలాపురం సర్వీసులు కుక్కునూరు, రాజమండ్రి మీదుగా, భీమవరం సర్వీసు పాల్వంచ, దమ్మపేట, చింతలపూడి, ఏలూరు మీదుగా, ఏలూరు సర్వీసు కొత్తగూడెం, సత్తుపల్లి, చింతలపూడి మీదుగా నడుస్తాయని పేర్కొన్నారు.అన్ని సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు. భద్రాచలం, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ పి. జంగయ్య కోరారు.

# కురుమిద్ద కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా జోసెఫ్



**యాచారం, సెప్టెంబర్ 21(మీడియా టుడే)**
కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ యాచారం మండల అధ్యక్షులు మోటే శ్రీశైలం అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి ఎన్నిక కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా గోపాలి జోసెఫ్, ఉపాధ్యక్షులుగా జక్కుల రాజు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.  ప్రధాన కార్యదర్శిగా నీలం చక్రపాణి, కార్యదర్శి సూరిగి రమేష్ గౌడ్, కోశాధికారి పలమోని రాజు, ప్రచార కార్యదర్శి నీలం శ్రీను, కార్యవర్గ సభ్యులు గొట్టే శేఖర్, బాలయ్య, గోవర్ధన్, శంకర్, ఎన్ రవీందర్ సలహాదారులు గొట్టే యాదయ్య, ఎడ్ల సత్యనారి, నీలం జంగయ్య, యాదయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి. రాజశేఖర్ రెడ్డి, యూత్ మండల ప్రెసిడెంట్  జయప్రకాష్, రామకృష్ణ యాదవ్, వార్డు సభ్యులు గోపాలి కల్పన మహేందర్, సముద్రాల ప్రవీణ్, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు పంది ఆంజనేయులు,యాదయ్య,  చంద్రయ్య,జి.లక్ష్మయ్య, కల్లెపల్లి జంగయ్య , గోపాలి మహేందర్, శివకుమార్, ఎన్. శ్రీరాములు, మహేందర్ గౌడ్, అంజయ్య, జే. అంజయ్య, శివ ప్రసాద్ రెడ్డి, జి .పవన్ కుమార్, జంగయ్య తదితరులున్నారు.

# సామాజిక తెలంగాణ సాధనే కొండా లక్ష్మణ్ బాపూజీకి మనమిచ్చే ఘన నివాళి

**- గుజ్జ సత్యం, జాతీయ ఉపాధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం**



**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 21**
హైదరాబాద్ మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణవాది, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలు ఆత్మగౌరవంతో, సమాన అవకాశాలతో జీవించాలన్నదే కొండా లక్ష్మణ్ బాపూజీ ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ కోసం తన స్వగృహమైన జలదృశ్యాన్ని సైతం ఉద్యమానికి అంకితం చేసిన బాపూజీ త్యాగం, దూరదృష్టికి నిదర్శనమన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో బాపూజీ ఆశించిన సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధనపై సమాజం మరోసారి చర్చించాల్సిన అవసరంఉందన్నారు.విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక ప్రగతి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందినప్పుడే సంపూర్ణ తెలంగాణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలపై కుల సర్వే నిర్వహించి, దాని ఆధారంగా విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బిల్లులను ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీలు, పేదలు, బలహీన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించడంపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని గుజ్జ సత్యం కోరారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల అంశం కూడా కీలకంగా మారిందని, ప్రస్తుతం రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమల్లో ఉందని ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ పేర్కొంటోందన్నారు.భూమి, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం సాగిన తెలంగాణ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే బాపూజీకి నిజమైన నివాళి. సామాజిక అసమానతలు తొలగి, బహుజన వర్గాలకు సమాన అవకాశాలు లభించే తెలంగాణ నిర్మాణంకోసంప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమించాలి" అని గుజ్జ సత్యం అన్నారు.నిరుద్యోగ యువత సమస్యలపైనా ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన కోరారు. కాగా, ప్రభుత్వ ఖాళీలను దశలవారీగా భర్తీ చేస్తామని, ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కన్వీనర్ కర్నాటి ధనంజయ, బీసీ సమన్వయ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ రఘురాంనేత, ఈశ్వరమ్మ యాదవ్ , పెద్ది జగదీష్ , జ్ఞానేశ్వర్, వెంకన్న, అశోక్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# భైంసాలో గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

**- ఎస్పీ ఆధ్వర్యంలో రూట్ మార్చ్ సున్నిత ప్రాంతాల పరిశీలన**



**భైంసా, సెప్టెంబర్ 21**
**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
భైంసా పట్టణంలో మంగళవారం జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం భైంసా పట్టణంలో భారీ రూట్ మార్చ్ నిర్వహించారు.గణేష్ నిమజ్జన శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాలు, కీలక కూడళ్లు, సున్నిత ప్రాంతాలు, ట్రాఫిక్ రద్దీ ఏర్పడే ప్రదేశాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. శోభాయాత్ర సందర్భంగా భద్రతా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాలను వీలైనంత త్వరగా ప్రారంభించి, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిమజ్జన ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకునేలా సహకరించాలని ఎస్పీ కోరారు. శోభాయాత్రలో డీజే సౌండ్‌ను నిర్ణీత పరిమితులకు లోబడి మాత్రమే వినియోగి ంచాలని సూచించారు. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.నిమజ్జన శోభాయాత్రలో విద్యుత్ తీగలు, హైటెన్షన్ వైర్లు, రహదారులపై ట్రాఫిక్, జనసమ్మర్థం తదితర అంశాల విషయంలో నిర్వాహకులు, యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. పోలీస్ శాఖ సూచించిన మార్గాల్లోనే శోభాయాత్రను కొనసాగించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వకుండా పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ రూట్ మార్చ్‌లో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వానర సేన గణపతి మండపంలో ఘనంగా మహాగణపతి హోమం

**లోకకల్యాణార్థం 51 నారికేళ అష్టద్రవ్య హవనం - పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 21**
హైదరాబాద్,లోకకల్యాణం, సమాజ శాంతిని ఆకాంక్షిస్తూ బేగంబజార్ ఫీల్‌ఖానాలోని వానర సేన గణపతి మండపం వద్ద 'విశ్వ విజయ్ మిత్ర మండల్' ఆధ్వర్యంలో సహస్ర మోదక, 51 నారికేళ అష్టద్రవ్య మహాగణపతి హోమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. మండప నిర్వాహకులు సూరజ్ వ్యాస్, హనుమాన్ వ్యాస్, కమల్ పాండేల నేతృత్వంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వేద పండి తులు, ప్రధాన పూజారి ప్రసాద్ భట్ శిష్యబృందం ఆధ్వర్యంలో గణపతి పూజ, కలశ స్థాపన, మహాభిషేకం, పుష్పాలంకరణ, 51 కొబ్బరికాయలు-అష్టద్రవ్యాలతో ప్రత్యేక హవనం, మహామంగళహారతి వంటి విశేష పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్, పవన్ పూజారి, మహావీర్ శర్మ తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శివశంకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ప్రధాన పూజారి ప్రసాద్ భట్, అతిథులు మాట్లాడుతూ.. మహాగణపతి హోమంలో పాల్గొనడం వల్ల సర్వ విఘ్నాలు తొలగిపోయి, ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. వ్యాపార కేంద్రమైన బేగంబజార్‌లో ఇలాంటి ఆధ్యాత్మిక



కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ హోమాన్ని తిలకించేందుకు బేగంబజార్ పరిసర ప్రాంతాల నుంచి మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఉపాధ్యాయుడే భావితరాల శిల్పి

**తెలంగాణ బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం**

**విద్యలో నాణ్యత, సాంకేతికతతో పాటు విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలి: వక్తలు**



**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 21**
హైదరాబాద్, విద్యార్థి సమగ్ర వ్యక్తిత్వ వికాసంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమని, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పి ఉపాధ్యాయుడేనని పలువురు ప్రముఖులు కొనియాడారు. బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని బిర్లా నక్షత్రశాల ఆడిటోరియంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికిశాసనమండలి సభ్యుడు, శాసనమండలి భారతీయ జనతా పార్టీ పక్ష నేత ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుడే కేంద్రబిందువని, పాఠశాలల్లో పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత గురువులపైనే ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం అంటే యావత్ సమాజ భవిష్యత్తును గౌరవించ డమేనని అన్నారు.సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మధ్యతరగతి, పేద కుటుంబాల పిల్లలకు అందుబాటు ఫీజులతో నాణ్యమైన చదువును అందించడంలోబడ్జెట్‌పాఠశాలలు విశేష సేవలం దిస్తున్నా యన్నారు. పాఠశాలల నిర్వహణలో ఎదురవు తున్న సవాళ్ల పరిష్కారానికి ప్రభుత్వం, విద్యాశాఖ సహకరించాలని కోరారు.సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రసంగిస్తూ.. కృత్రిమ మేధస్సు, ఆధునిక సాంకేతికత సమాచారాన్ని అందించ గలవు కానీ, విద్యార్థికి సరైన దిశను చూపించి మార్గదర్శనం చేసేది ఉపాధ్యాయుడేనని స్పష్టం చేశారు. విద్యార్థులను కేవలం మార్కులు, ర్యాంకులకే పరిమితం చేయకుండా సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సమస్యల పరిష్కారం, నైతిక విలువల వైపు నడిపించాలని పిలుపుని చ్చారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి జె. మల్లారెడ్డి, కోశాధికారి జె. శ్రీని వాసరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ పి. జాలంధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, కోశాధికారి మునీందర్ రావుతో పాటు పలువురు విద్యావేత్తలు,పాఠశాలలనిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తాం - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**




**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్21(మీడియా టుడే):** ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ఎస్సీ, ఎస్టీల రక్షణ కోసం ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు.సోమవారం జిల్లా ఐడీఓసీలో కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, నీలాదేవి, డీబీఎఫ్ శంకర్తో కలిసి ల్యాండ్, సర్వీస్ (ఆర్ఓఆర్), అట్రాసిటీస్ అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలు, భూ సమస్యలు, రోస్టర్ విధానం, బ్యాక్‌లాగ్ పోస్టులు, అట్రాసిటీ కేసుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీలపై వేధింపులు, అన్యాయం జరిగితే కఠిన చర్యలు తీసుకుం టామని వెంకటయ్య హెచ్చరించారు. బాధితులకు ఎఫ్ఐఆర్ నుంచి చార్జిషీట్, పరిహారం వరకు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో 2014 నుంచి ఇప్పటివరకు 1,115 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైనట్లు ఎస్పీ రోహిత్ రాజు కమిషన్‌కు వివరించారు. ప్రస్తుతం 51 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 20 కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేసినట్లు, రెండు కేసుల్లో హైకోర్టు స్టే ఉండగా, తొమ్మిది కేసులు లీగల్ ఒపీనియన్‌లో ఉన్నాయని తెలిపారు.ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సీడీపీవోలు జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని కమిషన్ చైర్మన్ సూచించారు. న్యాయం కోసం వచ్చే బాధితుల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

**గిరి మార్ట్‌ను అభినందించిన కమిషన్ చైర్మన్..**

భద్రాచలంలో ఏర్పాటు చేసిన గిరి మార్ట్ ఆదర్శనీయమని వెంకటయ్య అన్నారు. గిరిజన మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడంతో పాటు వారి సంప్రదాయాలు, జీవన విధానాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. గిరి మార్ట్ ఏర్పాటులో చొరవ చూపిన ఐటీడీఏ పీఓ రాహుల్‌ను అభినందించారు.భద్రాద్రి జిల్లా పవిత్రమైన ప్రాంతమని, శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వెంకటయ్య అన్నారు. అనంతరం న్యాయం కోసం వచ్చిన ఎస్సీ, ఎస్టీ బాధితుల నుంచి కమిషన్ సభ్యులు దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు రిఫర్ చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయవద్దని అధికారులకు సూచించారు.అంతకుముందు కమిషన్ చైర్మన్‌కు భద్రాద్రి పోలీస్, ఏఆర్ విభాగాల ఆధ్వర్యంలో గార్డ్ ఆఫ్ ఆనర్ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్వో పద్మావతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు పద్మశాలీలకు ఆదర్శం

## పద్మశాలి సంఘం అధ్యక్షులు బోల్లి బత్తిని దేవదాస్

గజ్వేల్ సెప్టెంబర్ 21 మీడియా టుడే



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు పద్మశాలీలందరికీ ఆదర్శమని పద్మశాలి సంఘం అధ్యక్షులు బోల్లి బత్తిని దేవదాస్ అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాలో ఆయన వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలతో అలంకరణ చేశారు.ఈ సందర్భంగా దేవదాస్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపితగా, తెలంగాణ కోసం నిరంతరం శ్రమించిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. పద్మశాలీల ఉన్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు ఆయన అని, ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాముని మురళి, అడ్వకేట్ కాళీ ప్రసాద్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం, మాజీ అధ్యక్షులు గాడిపల్లి శ్రీనివాస్, దేవులపల్లి రాజారాం, తలకొక్కుల దుర్గాప్రసాద్, గాడిపల్లి విజయ్, రాచకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పూల సత్యం, ప్రధాన కార్యదర్శి ఏ. రామచంద్రం, ఏడెల్లి రామచంద్రం, జిల్లా పద్మశాలి ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, నాగరాజు, సూరం లింగం,చక్రధర్, ఆంజనేయులు,తుమ్మ శ్రీనివాస్,తలకొక్కుల రాజేశం, దేవసాని పోశెట్టి, నల్ల శివకుమార్, వెంకటరమణ, భాస్కర్ తదితర పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'బేటీ పడావో' కంటే 'బేటీ బచావో' ముఖ్యం

## ఆచార్య విమలసాగరసూరీశ్వర్జీ మహారాజ్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 21

హైదరాబాద్, మహిళా సాధికారతతో పాటు వారి రక్షణకు సమాజం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రస్తుతం 'బేటీ పడావో' కంటే 'బేటీ బచావో' ఎంతో ముఖ్యమని జైనాచార్యులు ఆచార్య విమలసాగరసూరీశ్వర్జీ మహారాజ్ అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సోమవారం మహావీర్ స్వామి జైన శ్వేతాంబర్ సంఘ్ ఆధ్వర్యంలో 'భారతీయ నారీ: గౌరవం, భద్రత' సదస్సు జరిగింది.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాశ్చాత్య ధోరణుల ప్రభావంతో యువత ధర్మం, కుటుంబ వ్యవస్థలకు దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. లవ్ జిహాద్, మత మార్పిడుల ముప్పు నుంచి మన సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వక్త కాజల్ హిందుస్తానీ మాట్లాడుతూ.. వీర నారీమణుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ తరఫున కాజల్ హిందుస్తానీకి 'ఆర్య నారీ గౌరవ్ సమ్మాన్' పురస్కారం అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో జస్మత్ పటేల్, రిద్ధిష్ జాగీర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి టీటీడీ ఆర్థిక సాయం

## వినతిపై సానుకూలంగా స్పందించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



నారాయణఖేడ్, సెప్టెంబరు 21: నారాయణఖేడ్ నియోజకవర్గంలో భవ్యమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ద్వారా ఆర్థిక సహాయం అందిం చేందుకు చైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు సోమవారం ఆలయ వ్యవస్థాపకులు, లలితా వైభవం ట్రస్టు అధ్యక్షులు మలమంచి మోహన్ జ్యోషి సుప్రీంకోర్టు న్యాయవాది ఉదయసాగర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ జైపాల్‌రెడ్డిలతో కలిసి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును కలిశారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలో వెంకటేశ్వర స్వామి ఆలయం లేనందున భక్తుల సౌకర్యార్థం వైభవంగా ఆలయ నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మోహన్ జ్యోషి వివరించారు. ఆలయ నిర్మాణానికి టీటీడీ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.వినతిపై సానుకూలంగా స్పందించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు.. మోహన్ జ్యోషి అందజేసిన వినతిపత్రాన్ని సంబంధిత జేఈవోకు పంపించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన సహాయం అందించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ జోగినాథ్, నారాయణఖేడ్ ఆలయ కమిటీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గద్వాల పట్టణ ఆర్యవైశ్యులు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 21)



గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలూరి బిలకంటి రాము ఆధ్వర్యంలో పట్టణ ఆర్య వైశ్యులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా జన్మదిన పురస్కరించుకొని ప్రత్యేక పూలమాల దుశ్యాలువలతో సన్మానించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో మల్దకల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మనసాని నాగరాజ ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# 'ప్రజావాణి'లో సైదాపూర్ అన్నదాతల వినూత్న వినతి

## కార్యాలయం ఆచూకీ తెలియక రైతుల అవస్థలు.. నేడు అధికారులకు ఫిర్యాదు




మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 21

సైదాపూర్ మండల కేంద్రంలోని'మా సమస్యలు చెప్పుకుందామంటే మండలంలో ఇరిగేషన్ ఆఫీసే కనిపించడం లేదు.. దయచేసి మా కార్యాలయం ఎక్కడుందో వెతికిపెట్టండి సారూ!" అంటూ సైదాపూర్ అన్నదాతలు అధికారులను వేడుకున్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో పలువురు రైతులు హాజరై అధికారులకు ఈ మేరకు వినూత్నంగా వినతిపత్రం అందజేశారు.?సైదాపూర్ మండల కేంద్రంలో కరీంనగర్ డివిజన్-2 పరిధిలోకి వచ్చే ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయానికి బోర్డు గానీ, స్పష్టమైన చిరునామా గానీ లేకపోవడంతో సాగునీటి సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు. కాలువల మరమ్మతులు, నీటి విడుదలపై దరఖాస్తులు ఇద్దామంటే అధికారుల జాడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.?దీనిపై సంబంధిత డీఈఈని సంప్రదిస్తే హుజూరాబాద్ బస్టాండ్ వద్ద అని ఒకసారి, కేసీ క్యాంపు వద్ద అని మరోసారి పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని ఆరోపించారు. రైతులు అక్కడికి వెళ్లి చూస్తే ఆ కార్యాలయం ఇక్కడ లేదని స్థానికులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా కరీంనగర్ వెళ్లాల్సి వస్తోందని, అక్కడి నుంచి అనుమతులు వచ్చేసరికి కాలయాపన జరిగి పంటలుఎండిపోతున్నాయని ఆవేదన చెందారు.?జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి క్షేత్రస్థాయి విచారణ జరపాలని, మండల కేంద్రంలోనే పూర్తిస్థాయి కార్యాలయాన్ని ఏర్పాటు చేసి అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో రైతులు గడ్డం విశాల్, మొలుగు రమేశ్, కుమార్, యాదగిరి తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలో కొత్త పింఛన్లు

## ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్:** అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలో కొత్త పింఛన్లు అందజేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మానూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి--షాదీము బారక్‌కు సంబంధించిన 11 చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందడంతో వివాహ సమయంలో తల్లిదండ్రులపై ఆర్థిక భారం కొంత తగ్గుతుందని తెలిపారు.అనారోగ్యం, ప్రమాదాలు, వైద్య చికిత్స వంటి అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని సంజీవరెడ్డి పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజ నాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం జారీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సరుకులు, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా అందుతాయని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని, పథకాల కోసం దళారులను ఆశ్రయించకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు.




చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్, ఆత్మ చైర్మన్ వినోద్ పాటిల్, పలు గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రూ.20.30 కోట్లతో కోదాడ హుజూర్‌నగర్ బస్‌స్టేషన్లకు మహర్దశ

### కోదాడ ఆధునిక బస్‌స్టేషన్‌కు రూ.16.80 కోట్లు - హుజూర్‌నగర్ బస్‌స్టేషన్ పునరుద్ధరణకు రూ.3.50 కోట్లు

### మంత్రి ఉత్తమ్ కృషితో ప్రజా రవాణాకు కొత్త సొబగులు -ప్రయాణికుల సౌకర్యమే ప్రమాణం.. పనులు వేగవంతం చేయాలి

### నిర్మాణ నాణ్యతలో రాజీ పడొద్దు: మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ,సెప్టెంబర్ 21:** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృషితో కోదాడ, హుజూర్‌నగర్ పట్టణాల్లో ప్రజా రవాణా వ్యవస్థ సరికొత్త రూపును సంతరించుకోనుంది. కోదాడలో అధునాతన బస్‌స్టేషన్ నిర్మాణానికి రూ.16.80 కోట్లు, హుజూర్‌నగర్ బస్‌స్టేషన్ పునరుద్ధరణ--ఆధునికీక రణకు రూ.3.50 కోట్లు కలిపి మొత్తం రూ.20.30 కోట్లతో రెండు ప్రధాన రవాణా కేంద్రాలను అభివృద్ధి చేయనున్నారు.ఈ రెండు బస్‌స్టేషన్ల నిర్మాణ ప్రణాళికలు, ప్రయాణికులకు కల్పించాల్సిన వసతులు, పనుల పురోగతిపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్ష నిర్వహిం చారు. ప్రతిపాదిత నమూనాలను పరిశీలించిన ఆయన, పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని టీజీఎస్‌ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.కీలక రవాణా కూడలిగా ఉన్న కోదాడలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక బస్‌స్టేషన్‌ను నిర్మించనున్నారు. సుమారు 65,700 చదరపు అడుగుల విస్తీర్ణంతో కూడిన రెండు అంతస్తుల ప్రధాన టెర్మినల్ భవనం ఈ ప్రణాళికలో భాగంగా ఉండనుంది. విశాలమైన బస్ బేలు, ప్రయాణికుల నిరీక్షణ ప్రాంగణం, క్రమబద్ధమైన బస్ డ్రైవ్‌వేలు, కార్లు--ద్విచక్ర వాహనాలు--టాక్సీలు--ఆటోలకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించనున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ పాయింట్లు, వేర్వేరు ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, భద్రతా క్యాబిన్లు, సెన్సర్ బారికేడ్లు, పచ్చదనంతో కూడిన ప్రాంగణం ఏర్పాటు చేయనున్నారు. ప్రయాణికుల సౌకర్యాలతో పాటు సిబ్బంది విశ్రాంతి గదులు, పరిపాలనా విభాగాలు, శిక్షణ గది వంటి వసతులు కూడా అందుబాటులోకి రానున్నాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాణిజ్య సముదాయం, రెస్టారెంట్--హోటల్ ఏర్పాటుకు ప్రత్యేక స్థలాలను ప్రతిపాది ంచారు. హుజూర్‌నగర్ బస్‌స్టేషన్‌ను రూ.3.50 కోట్లతో ఆధునికంగా పునరుద్ధరిం నున్నారు. ప్రతిపాదిత నమూనా ప్రకారం సుమారు రెండు ఎకరాల పరిధిలో, 28,392 చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణంతో రెండు అంతస్తుల టెర్మినల్‌ను అభివృద్ధి చేయనున్నారు. విశాలమైన ప్లాట్‌ఫామ్, ప్రయాణికుల నిరీక్షణ ప్రాంగణం, వాణిజ్య స్థలాలు, పార్కింగ్, బస్సుల రాకపోకలకు అనువైన అంతర్గత మార్గాలతో బస్‌స్టేషన్‌కు కొత్త రూపు తీసుకురానున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "కోదాడ, హుజూర్‌నగర్ ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, గౌరవప్రదమైన ప్రయాణ వసతులు కల్పించడమే మా లక్ష్యం. బస్‌స్టేషన్ అంటే కేవలం బస్సులు వచ్చి వెళ్లే ప్రదేశం కాదు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు సహా ప్రతి ప్రయాణికుడికి భరోసా ఇచ్చే ప్రజా సౌకర్య కేంద్రంగా ఉండాలి" అని పేర్కొన్నారు."ప్రతి రూపాయి ప్రజలకు కనిపించే సౌకర్యంగా మారాలి. నిర్మాణంలో నాణ్యత, పనుల్లో వేగం---రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. అనవసర జాప్యానికి అవకాశం లేకుండా స్పష్టమైన కార్యాచరణతో రెండు బస్‌స్టేషన్ల పనులను ముందుకు తీసుకెళ్లాలి" అని అధికారులను ఆదేశించారు.కోదాడ--హుజూర్‌నగర్ బస్‌స్టేషన్లు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు లభించడంతో పాటు పట్టణాల రూపురేఖలు మారుతాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మాణ సమయంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ రెడ్డి, టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, చీఫ్ ఇంజనీర్ కవితతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శంషాబాద్ - చెన్నై ప్రతిపాదిత బుల్లెట్ రైలు మార్గాన్ని సూర్యాపేట - కోదాడ మీదుగా ఏర్పాటు చేయాలి

**కోదాడ, సెప్టెంబర్ 21 (మీడియా టుడే)-:** శంషాబాద్ నుండి చెన్నై వరకు ప్రతిపాదిత బుల్లెట్ రైలు మార్గాన్ని సూర్యాపేట, కోదాడ మీదుగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం కోదాడ పట్టణంలోని రంగా దియేటర్ వద్ద బుల్లెట్ రైలు మరియు రైలు కారిడార్ సాధన సమితి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సాధన సమితి నాయకులు మాట్లాడుతూ.. హైదరాబాద్ - చెన్నై మధ్య ప్రతిపాదిత బుల్లెట్ రైలు కారిడార్ అత్యంత ప్రాధాన్యత కలిగినదని, దీనిని సూర్యాపేట - కోదాడ మీదుగా ఏర్పాటు చేస్తే ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. కోదాడ, సూర్యాపేట ప్రాంతాలు విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న ముఖ్యమైన వాణిజ్య కేంద్రాలని, ఇక్కడి నుండి వేలాది మంది ప్రజలు వ్యాపార, విద్య, వైద్య అవసరాల నిమిత్తం హైదరాబాద్, విజయవాడ, చెన్నై వెళ్తుంటారని పేర్కొన్నారు. ఈ మార్గంలో బుల్లెట్ రైలు వస్తే ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధితో పాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనను పరిశీలించి బుల్లెట్ రైలు మార్గాన్ని సూర్యాపేట - కోదాడ మీదుగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టామని, ఈ సంతకాలను ప్రధానమంత్రి, రైల్వే మంత్రి, ముఖ్యమంత్రికి పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ కనగాల నారాయణ, పాలూరి సత్యనారాయణ, చింతా బాబు మాదిగ, త్రిపుర శెట్టి రాజు, పోలిశెట్టి కృష్ణయ్య, ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, పసుపులేటి రామారావు ,నూనె సులోచన , డాక్టర్ ప్రసాద్ ఈఎన్టి సలికంటే రామారావు, దేవరశెట్టి



బ్రహ్మయ్య, పంది తిరపయ్య, సైదా నాయక్, నాగేంద్ర చారి, ఏపూరి సత్యరాజు, ఓరుగంటి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి ,సిపిఎం,టిడిపి, కాంగ్రెస్, బీఆర్ఎస్,జనసేన, ఎమ్మార్పిఎస్ ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం పార్టీల ప్రతినిధులు మరియు పట్టణంలోని హమాలీల సంఘం వారు శాలివాహన సంఘం వారు యాదవ సంఘం వారు తదితర కుల సంఘాల వారు పాల్గొనడం జరిగింది. ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు

# కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు





**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 21:** రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలోప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం, యువజన సంఘ అధ్యక్షులు సామల్ల సతీష్, అష్టమవాడ పెద్దలు, యువజన సంఘ కార్యవర్గం, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**ఇటిక్యాలలో....**

మండలంలోని ఇటిక్యాల గ్రామంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనకు...పద్మశాలిల ఉన్నతికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సామల్ల గోపి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, బింగి మురళి, ఆడేపు రాము, స్వర్గం రాజారాం, మహేష్, వెంకటి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుంకుమ పూజలు అన్న ప్రసాద కార్యక్రమాలు




**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 21:** రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా పలు గణపతి మండపాలలో సోమవారం కుంకుమ పూజలు, అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో వందేమాతరం యూత్, మండలంలోని చింతలూరు ఆంజనేయ స్వామి దేవాలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మహిళలు ప్రత్యేక పూజలు, కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని నాగారం యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్, కమీషనర్ మనోహర్ గౌడ్, రాకేష్ నాయక్, శ్రీదర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గోపి రాజారెడ్డి, ఏలిగేటి అనిల్, బర్కం మల్లేష్ లు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగపల్లి శంకర్, చిలుక సత్యానంద్, చింతకుంట రాజేష్, ఆడేపు మనోజ్, బద్దినపల్లి ప్రశాంత్, కుంచల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన

# ప్రజా సమస్యల పరిష్కారం కావడం లేదు

### -ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు21(మీడియా టుడే):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన ప్రజా సమస్యలు మారడం లేదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో లో లెవెల్ బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణ సాధనకై మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు,మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం ఆధ్వర్యంలో రెండు రోజుల పాదయాత్ర ముగింపు, తహసిల్దార్ కు వినతి పత్రం అందించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారి నాయకులు మారిన గ్రామీణ ప్రాంతాలు కనీస సౌకర్యాల సమకూరడం లేదని అన్నారు.విద్య వైద్య రంగాలు వస్తావ్యస్తంగా ఉన్నాయని, బంగారు తెలంగాణ,ఇందిరమ్మ రాజ్యం పేరుతో ప్రభుత్వాల పాలన జరిగిన గ్రామీణ ప్రాంతాలు కనీస సౌకర్యాలను పొందలేకపోతున్నాయన్నారు.లో లెవెల్ బ్రిడ్జిలతో రైతులకు, రవాణాకు, వైద్యానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా చేస్తున్నాయని వారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ప్రజాప్రతినిధులు అమలుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.కమిషన్ల కోసమే హైవే లకు కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ,గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను నిర్లక్ష్యం చేస్తున్నారని సమస్యలు పరిష్కారం చేయకుంటే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన ప్రజలు చైతన్యవంతులై పోరాటాలు చేయాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలలో ఎప్పుడూ ముందుంటుందని, మండలంలోని లో లెవెల్ బ్రిడ్జిలు రాయిపల్లి కాలువపల్లి మధ్య, ఆత్మకూరు మొరిపిరాల గ్రామాల మధ్య,ఆత్మకూరు కొరటికల్ గ్రామాల మధ్య,రహీంఖాన్ పేట పోతిరెడ్డిపల్లి మధ్య,సారగండ్ల గూడెం పారుపల్లి, రాఘవాపురం కూరెళ్ళ గ్రామాల మధ్యలో, కూరెళ్ళ పల్లెర్ల మధ్యలో,లింగరాజు పల్లి వలిగొండ హైవే రోడ్డు మధ్యలో ఉన్న లో లెవెల్ బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణ సాధనకై మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. పాదయాత్రలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, ఎండి నయీమ్, గుర్రం రాజమణి,జక్క దయాకర్ రెడ్డి,బొబ్బల లాల్ రెడ్డి,అంబోజు రాములు,జల్ది రాములు,మజ్జిగ నరసయ్య, కల్వల నరసయ్య, మారుపాక అంజయ్య,సోలిపురం లింగారెడ్డి,గాజుల సిద్ధులు, పాదయాత్రలో పాల్గొనగా జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,సహాయ కార్యదర్శిలు బోలగాని సత్యనారాయణ,చేడ చంద్రయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్,చెక్క వెంకటేష్, కళ్లెం కృష్ణ, కుసుమాని హరిచంద్ర, సీపీఐ సీనియర్ నాయకుడు పాశికంటి నరసయ్య , తెలంగాణ ప్రజానాట్యమండలి భూషి పాక నరసింహ, కలకోశీడ సంజీవ, గణేష్ , కట్ల యాదగిరి, మోత్కూర్ మండల కార్యదర్శి అన్నకు వెంకట్, మోట కొండూరు మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం , యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, వలిగొండ మండల కార్యదర్శి చలిగంజి వీరస్వామి, పాదయాత్రకు సంఘీభావం తెలుపగా అన్ని గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివిధ ఫిర్యాదులకు సంబంధించిన 31 ఫిర్యాదులు




**నిజామాబాదు సెప్టెంబర్ 21 (మీడియా టుడే ప్రతినిధి):** సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాది దారుల నుండి 31 ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ స్వీకరించారు.ఈ రోజు నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు .ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ , సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని , పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలిపారు.వివిధ ఫిర్యాదులకు సంబందించిన 31 ఫిర్యాదు లను స్వీకరించారు.

# పోషకాహారంపై అవగాహన



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 21:** రాయికల్ పట్టణంలోని 10వ వార్డులో, రెండవ అంగన్వాడి కేంద్రంలో, మండలంలోని ఇటిక్యాల ఆరవ కేంద్రంలో, సింగరావుపేట గ్రామంలో సోమవారం పోషణ మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నారుల ఎత్తు, బరువులను క్రమం తప్పకుండా నమోదు చేయించుకోవాలని,మొదటి వెయ్యి రోజుల పోషణ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అత్యంత కీలకమని సూచించారు. పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక రోగాలను దూరం పెట్టవచ్చని తెలిపారు.ఆరేళ్ల లోపు చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యతను వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో ఆరోగ్య రక్షణ,పౌష్టికాహారంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మచ్చ గంగ లక్ష్మి, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, గంగారెడ్డి, మచ్చ శేఖర్, బాపూరపు రాజీవ్,హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, ఏఎన్ఎమ్ ఫాతిమా, అంగన్వాడి ఉపాధ్యాయులు పుష్పలత, ఉమారాణి, సిందూరి, వనిత, ఆశాలు విజయలక్ష్మి, సరిత, వసంత, ఆయా విజయలక్ష్మి, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి ఎనిమిది వినతులు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 21:** రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణికి వివిధ సమస్యలపై ఎనిమిది వినతులు వచ్చినట్టు ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు. ఇందులో పట్టణంలోని కొండపోచమ్మ కాలనీ వాసులు డ్రైనేజీ పూడ్చి కొందరు ఇష్టారాజ్యంగా ఇళ్ల నిర్మాణం చేపట్టారని దీంతో మురుగు బయటకు వెళ్లే పరిస్థితి లేక రోగాల బారిన పడుతున్నామని... మండలంలోని తాట్లవాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని వెంటనే ఉపాధ్యాయుల నియమకం చేపట్టాలని ఉపసర్పంచ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఎంపిఓ సుష్మ, ఎస్సై సుధీర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ కు వినతి**

రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని 4వ, 6వ వార్డుల్లో మౌలిక వసతులు కల్పించాలని సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్కలెక్టర్కు గ్రామస్థులు వినతిపత్రం సమర్పించారు. 4వ వార్డులో సీసీ రోడ్డు నిర్మించడంతో పాటు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని...6వ వార్డువార్డులో సీసీ రోడ్డు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, కనికరపు స్వామి, నీలి మల్లయ్య, సోమ రాములు, సోమ బుచ్చన్న, సోమ వరలక్ష్మి, సోమ రాజు, సోమ నవ్య తదితరులు పాల్గొన్నారు.



# జెండా గుడిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



**నిజామాబాదు సెప్టెంబర్ 21 (మీడియా టుడే ప్రతినిధి):** నగరంలోని జెండా బాలాజీ ఆలయాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితికి ముందు ఇందూరులో జెండా ఉత్సవాలు నిర్వహించడం సాంప్రదాయమన్నారు. ఎన్నో ఏళ్లుగా తాను జెండా జాతరలో పాల్గొంటున్నానని గుర్తు చేసుకున్నారు. జెండాను నగర పురవీధుల్లో శోభాయాత్రగా ఊరేగింపు తీయడం, బాలాజీ ఆలయంలో వారం రోజుల పాటు పూజించడం ఆనవాయితీ అన్నారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, నాయకులు మారావార్ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 52 ఏళ్ల చరిత్ర ఎర్రవల్లి గ్రామ మట్టి గణపతి

## తరాలు మారిన సాంప్రదాయం మారలేదు రామకోటి రామరాజు

### అచంచల భక్తికి, సాంప్రదాయం పరిరక్షణకు నిదర్శనం



**మార్కుక్ సెప్టెంబర్ 21 , మీడియా టుడే**
ఎర్రవల్లిలో మట్టి గణపతి ప్రతిష్ఠకు 52 ఏళ్ల చరిత్రను కొనసాగిస్తూ భక్తి, సాంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తున్న సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ భక్తులను శ్రీరామకోటి భక్త సమాజం గుర్తించి సోమవారం ఘనంగా సన్మానించారు సంస్థ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ 52ఏళ్లుగా మట్టి గణపతి సాంప్రదాయాన్ని కొనసాగించడం ఎర్రవల్లి గ్రామ భక్తుల అచంచల భక్తికి, సంప్రదాయ పరిరక్షణకు నిదర్శనమన్నారు. తరాలు మారుతున్నా మట్టి గణపతి ఆరాధనను కొనసాగించడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్న ఎర్రవల్లి గ్రామాన్ని మరింత ప్రోత్సహించడమే రామకోటి సంస్థ లక్ష్యమని, మట్టి గణపతుల ప్రతిష్ఠను ప్రతి గ్రామం ఆదర్శంగా తీసుకోవాలని రామకోటి రామరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి, విజయసేన రెడ్డి, వెంకట్ రెడ్డి , బుచ్చిరెడ్డి, చాకలి మల్లేశం, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, పాండరి హనుమాన్ భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో ఆలయానికి వెళ్లే పురాతన దారి



**యాచారం, సెప్టెంబర్ 21(మీడియా టుడే):**
మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే పురాతన నక్షా దారి కబ్జాకు గురైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ హైవే నుంచి యాచారం రెవెన్యూ సర్వే నంబర్లు 53, 54, చౌదర్‌పల్లి సర్వే నంబర్లు 63, 64 మధ్య నుంచి ఆలయానికి, గ్రామానికి వెళ్లే ఈ దారి కొన్నేళ్లుగా ప్రజల వినియోగంలో ఉందని తెలిపారు.గత ఏడాది నుంచి కొందరు పక్క సర్వే నంబర్లకు చెందిన వ్యక్తులు దారిని కబ్జా చేశారని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్‌లకు వినతిపత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి నక్షా దారిని పరిరక్షించి, ఆలయానికి వెళ్లే మార్గాన్ని పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరారు.

# జూరాల ప్రాజెక్ట్ ని సందర్శించనున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

## బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 21)**
గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ రేపు అనగా 22 వ తేదీ ర ఉదయం 10:00 గంటలకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు దరూర్ మండలం లోని జూరాల ప్రాజెక్టు ని సందర్శించి ప్రాజెక్ట్ దిగువన ఉన్న ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపైన రైతులతో సమస్యలు తెలుసుకోవడానికి వస్తున్నారని మండలాలలోని దరూర్ మండలం,కెటి దొడ్డి మండలం, గద్వాల మండలం ,మల్దకల్, గట్టు అన్ని మండలం ,గ్రామాల రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి గారు, మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, రజక నర్సింలు ,అశోక్ రెడ్డి, తిమ్మారెడ్డి ,రఘు గౌడ్ ,సతీష్ తదితరులు హాజరయ్యారు..

# గణపురం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు ఎస్పీ

## పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచన



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 21**
జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించే లక్ష్యంతో జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ సోమవారం గణపురం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు.పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన అదనపు ఎస్పీ.. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు

# కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ నాయక్



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 21**
: జిల్లా పర్యటనలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ నాయక్ కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య ఆరోగ్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, ల్యాబొరేటరీ మరియు ఔట్ పేషెంట్ (ఒపి) విభాగాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. ఫార్మసీలో అవసరమైన మందుల లభ్యత, మందుల నిల్వలు, వాటి నిర్వహణను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన ముఖ్యమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. ల్యాబొరేటరీని పరిశీలించి రోగులకు అందిస్తున్న వివిధ పరీక్షలు, పరీక్షలకు అవసరమైన సామగ్రి లభ్యత మరియు రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. రోగులకు అవసరమైన పరీక్షలను సకాలంలో నిర్వహించి, పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అదేవిధంగా ఓపీ రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించి, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బందితో డాక్టర్ రవీందర్ నాయక్ నేరుగా మాట్లాడుతూ. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, గర్భిణీలు మరియు చిన్నారులకు అందిస్తున్న సేవలు, సీజనల్ వ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యలు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలను చేరవేయడంలో ఆశా కార్యకర్తల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి కుటుంబంతో నిరంతరం సంబంధం కలిగి ఉంటూ అవసరమైన ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా మరియు ఇతర సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జ్వర కేసులపై నిరంతర నిఘా ఉంచాలని, జ్వర లక్షణాలతో బాధపడుతున్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించి సకాలంలో చికిత్స అందించాలని సూచించారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఇళ్లు మరియు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి నిర్మూలించడం వంటి చర్యలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సమయానుకూలమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో మందులు, పరీక్షలకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని డాక్టర్ రవీందర్ నాయక్ సూచించారు.ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఏంజెలిన్ ఆల్ఫ్రెడ్, జిల్లా వైద్య అధికారులు డాక్టర్ రాంరెడ్డి, డాక్టర్ నాగేంద్రబాబు, కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రేణు ప్రియాంక, జిల్లా డేటా మేనేజర్ కార్తీక్, ఆశా కార్యకర్తలు , వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏండిన పంట పొలాలను పరిశీలించి, రైతుల కు బరోసా కల్పించిన మాజీ మంత్రి







**సూర్యాపేట / పెన్ పహాడ్, సెప్టెంబర్ 21. మీడియా టుడే :**
పెన్ పహాడ్ మండలం నూర్జహాన్ పేట, గూడెపుకుంట తండా గ్రామాలలో ఎండిన పంటపొలాలను సందర్శించి, రైతులతో ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకొని, అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అలాగే చీదెళ్ల సబ్ స్టేషన్లో లాగ్ బుక్ ను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడిన మాజీ మంత్రి. రైతులకు పంటలను దూరం చేస్తున్న పాపం కాంగ్రెస్ దే, ఏ గ్రామంలో చూసినా వందల ఎకరాలు ఎండిపోయినయ్, కాలం పరిస్థితి చూసే రైతులు సగం పొలాలే నాటుపెట్టుకున్నరు. అందులోనూ సగం పైన పంటలు ఎండిపోయే పరిస్థితి అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్లుంది. ఈ ప్రభుత్వం పాలన తీరు, నీళ్లు, కరెంట్ పుష్కలంగా ఉన్నా, పంటలు ఎండబెడుతుండ్రు,ఉన్న కరెంటును కూడా సరిగ్గా ఇవ్వలేక మోటర్లు కాలిపోయే దుస్థితి, రైతుల పట్ల రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది. పంటలు చేతికొచ్చే సమయంలో కావాలనే ఎండబెడుతున్నరు, మీడియా సంస్థలు మీ విలేకరులను గ్రామాలలో తిప్పి సమాచారం తెలుసుకోండి, ఉన్న వాస్తవాలనే ప్రజలకు చూపే ప్రయత్నం చేయండి రైతాంగం విషయంలో రాజకీయాల అవసరం లేదు రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం ముందుకు సాగలేదు. ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ దయ్యం, రేవంత్ భూతం పట్టింది, ఆ దయ్యాలు, భూతాలను ఎట్లా వదిలించాలో రైతులకు తెలుసు, ప్రశ్నిస్తే తప్ప ఈ ప్రభుత్వానికి కనికరం ఉండదు, కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని సాధించుకొని పదేండ్లు సస్యశ్యామలంగా పంటలు పండించుకున్నం, మరో మారు పంటలు కాపాడుకునేందుకు పోరాటానికి సిద్ధం కావాలి, 24 గంటలు కరెంటు ఇవ్వడానికి అన్ని అవకాశాలు ఉన్నాయి, కన్నేపల్లి పంప్ హౌస్ ఇప్పుడు స్విచ్ ఆన్ చేసినా నీళ్లు సరిపడా ఉన్నాయి, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, మంత్రులను హెచ్చరిస్తున్నా, ఇదే పరిస్థితిలో కొనసాగిస్తే రైతులు మీ వెంట పడటం ఖాయం, కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు మీద, నా మీద దాడులు చేస్తే ఎండిపోయిన పొలాలు మర్చిపోతయా.. మీ డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజల ఇబ్బందులు తొలిగిపోతాయా..ఈ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పంటలకు నీళ్లు, కరెంట్ పై దృష్టి పెడితే మంచిది. లేనిపక్షంలో ఈ ప్రభుత్వం పైన, రైతుల పక్షాన బి ఆర్ యస్ పోరాటం తప్పదు.,

# టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి

## చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 21.**
సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్ రామ్ మందిర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డిని జగ్గారెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నిర్మలా జగ్గారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా ఏడు సంవత్సరాలకు పైగా సుదీర్ఘకాలం పనిచేశారని తెలిపారు. ఆమె హయాంలో జిల్లా కేంద్రంలో ఏ విధంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించామో, అంతకంటే ఎక్కువగా చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. చంద్రశేఖర్ రెడ్డికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని జగ్గారెడ్డి సూచించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.నిర్మలా జగ్గారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆమె మాదిరిగానే అందరితో సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అధిష్టానానికి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే సంజీవరెడ్డినారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డిపై



నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన ఏఐసీసీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చంద్రశేఖర్ రెడ్డి ఎంపికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను వినియోగించుకోవాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు

**పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, సెప్టెంబర్ 21**
విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు తదితర లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని మాజీ గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి సూచించారు. సోమవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. జ్వరాల లక్షణాలు కనిపించినప్పుడు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేయకుండా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మెరుగైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు, పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరాల విషయంలో స్వీయ వైద్యం చేసుకోకుండా వైద్యుల సూచనలు పాటించాలని కేడం లింగమూర్తి కోరారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103